జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

సంపుటి 16 సంచిక 79 విశాఖపట్నం శుక్రవారం 10 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు జగన్ శంఖుస్థాపన



అమరావతి : ముఖ్యమంత్రి జగన్ కడప జిల్లాలో పర్యటించారు. గురువారం కడప జిల్లాకు సిఎం చేరుకున్నారు. హెలికాప్టర్ దిగగానే రాయచోటి ప్రజలకు ముఖ్యమంత్రి అభివాదం చేశారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, రాయచోటి ముస్లిం మత పెద్దలను ముఖ్యమంత్రి కలిశారు. శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం కుమారుడి వివాహ వేడుకలకు ముఖ్యమంత్రి హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలోనూ సిఎం జగన్ పాల్గొన్నారు. సొంత నియోజకవర్గం పులివెందుల (వైఎస్ఆర్ జిల్లా) లో శ్రీకృష్ణుడి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగన్ పాల్గొన్నారు. పులివెందులలోనే శిల్పారామంను ప్రారంభిస్తారు. ఆపై శ్రీస్వామి నారాయణ్ గురుకుల్ స్కూల్‌కు సిఎం జగన్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది.

## దూసుకుపోతున్న సామాజిక సాధికార రథం..

### సమన్యాయంపై నాయకుల స్వరం




అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక సాధికార యాత్ర పేరుతో బస్సు యాత్ర చేపట్టింది వైసీపీ. అందులో భాగంగా ఈరోజు అనకాపల్లిలో సామాజిక సాధికార యాత్ర జరిగింది. ఈ సందర్భంగా.. నిర్వహించిన సభలో డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాల నాయుడు, రాజన్న దొర, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. సమాజంలో గుర్తింపు లేని ఎందరో బడుగు బలహీన వర్గాల నేతలకు వైసీపీ ప్రభుత్వంలో గుర్తింపు దక్కిందన్నారు మంత్రి గుడివాడ అమర్నాథ్. ప్రజా సంక్షేమంతోపాటు ప్రాంతాల అభివృద్ధి చేస్తున్న నాయకుడు.. సీఎం జగన్ అని చెప్పారు. కృష్ణా జిల్లా పామర్రులో వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర కొనసాగింది. ఈ బస్సు యాత్రలో మంత్రులు జోగి రమేష్, మేరుగ నాగార్జున, ఎంపీలు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, నందిగం సురేష్, కొలుసు పార్థసారధితోపాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం.. పామర్రు బహిరంగ సభలో ప్రసంగించారు వైసీపీ ప్రజా ప్రతినిధులు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ ప్రజలా చంద్రబాబును నమ్మి మోసపోవద్దన్నారు మంత్రి మేరుగు నాగార్జున. అందరూ ఐక్యంగా ఉండి సీఎంగా మళ్లీ జగన్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా కావలిలో సామాజిక సాధికార బస్సు యాత్రలో రీజినల్ కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు మస్తాన్‌రావు, ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. రాజ్యసభకు నలుగురు బీసీలను పంపిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు రాజ్యసభ సభ్యులు మస్తాన్‌రావు. కేబినెట్‌లో 75 శాతం పదవులు బడుగు, బలహీన వర్గాలకు ఇవ్వడం దేశంలో ఎక్కడా జరగలేదని గుర్తు చేశారు ఎంపీ మస్తాన్‌రావు. మొత్తంగా.. సామాజిక సాధికార బస్సుయాత్ర ద్వారా గత ప్రభుత్వానికి, ఇప్పటి ప్రభుత్వానికి తేడాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు వైసీపీ ప్రజా ప్రతినిధులు. ముఖ్యంగా.. టీడీపీ పాలనలో బడుగు బలహీనవర్గాలకు ఎలాంటి గుర్తింపు దక్కిందో.. సీఎం జగన్ పాలనలో ఎలాంటి సంక్షేమ ఫలాలు అందాయో బస్సు యాత్ర ద్వారా తెలియజేస్తున్నారు.

## టీడీపీ, జనసేన పొత్తుల విషయంలో మరో కీలక అడుగు..



అమరావతి: తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ఐక్య కార్యాచరణ కమిటీ రెండో సమావేశం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో జరిగింది. రాజమండ్రి లో జరిగిన మొదటి సమావేశానికి కొనసాగింపుగా గురువారం జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి కమిటీలోని 12 మంది సభ్యులతో పాటు నారా లోకేష్ కూడా హాజరయ్యారు. టీడీపీ-జనసేన పొత్తు కుదిరి రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకూ సరైన కార్యాచరణ ప్రకటించలేదు. దీంతో ఈ సమావేశంలో ఉమ్మడి కార్యాచరణపై ప్రధానంగా చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు ప్రజా సమస్యలపై ఎలా ముందుకెళ్లాలని దానిపై స్పష్టతకు వచ్చారు. ఇటీవల చంద్రబాబు-పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఆ భేటీలో చర్చకు వచ్చిన అంశాలు కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. ఇప్పటికే ఉమ్మడిగా కార్యాచరణ ప్రకటించడం ఆలస్యం కావడంతో ఇకపై దూకుడుగా ముందుకెళ్లాలని రెండు పార్టీలు నిర్ణయించాయి. అంతేకాదు ఇకపై ఎక్కడికి వెళ్లినా రెండు పార్టీలు కలిసే వెళ్లాలని, ఎలాంటి ఉద్యమాలు గానీ, ఫిర్యాదులు గానీ చేయాల్సి వచ్చినా రెండు పార్టీల ప్రతినిధులు కలిసే వెళ్లాలని జేఏసీలో నిర్ణయించారు. వచ్చే వారం నుంచి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఓ షెడ్యూల్ కూడా సిద్ధం చేశారు. ఈనెల 18 నుంచి ఉమ్మడి పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేశారు. జేఏసీ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవే.. టీడీపీ-జనసేన పొత్తు ప్రకటన వచ్చిన తర్వాత ఇప్పటికీ ఎవరికి వారే అన్నట్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులున్నాయి. అందుకే ఇక రెండు పార్టీలు ఒకటే అనేలా ముందుకెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేశాయి. ఇక ప్రతి 15 రోజులకు ఒకసారి ఇకపై జేఏసీ సమావేశాలు ఆయా పార్టీల కేంద్ర కార్యాలయాల్లోనే ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ప్రధానంగా ఉమ్మడి మేనిఫెస్టో అంశంపై చర్చ జరిగింది. రాజమండ్రిలో జరిగిన మొదటి సమావేశంలో మేనిఫెస్టోపై చర్చ జరిగింది. తాజాగా ఉమ్మడి మినీ మేనిఫెస్టో రూపకల్పనకు రెండు పార్టీల నుంచి ముగ్గురేసి సభ్యుల చొప్పున కమిటీ ఏర్పాటు చేసింది జేఏసీ. ఈ కమిటీ మొదటి సమావేశం ఈనెల 13న జరగనుంది. ఇప్పటికే టీడీపీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ లోని ఆరు పథకాలతో పాటు జనసేన కూడా నాలుగైదు ప్రతిపాదనలు ముందుంచింది. ఈ ప్రతిపాదనలపై చర్చించి ఈనెల 17న మినీ మేనిఫెస్టో ప్రకటించే దిశగా ముందుకెళ్తున్నారు. మరోవైపు ఇప్పటికే రెండు పార్టీలు క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా ముందుకెళ్లేలా ఉమ్మడి జిల్లా స్థాయిలో సమన్వయ సమావేశాలు జరిగాయి. ఈనెల 14,15,16 తేదీల్లో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. నియోజకవర్గ,గ్రామస్థాయిలో రెండు పార్టీలు కలిసి పోరాటాలు చేయడంపై ఈ సమావేశాల్లో చర్చించారు. రెండు పార్టీలోని అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రజా సమస్యలపై పోరాటాల్లో ముందుగా రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై ఉద్యమం చేయనున్నారు. ఈనెల 18,19 తేదీల్లో రోడ్ల పరిస్థితిపై ఉమ్మడి ఆందోళనలునిర్వహించనున్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరువుపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. **(మిగతా 3లో..)**

## పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు..

**19 రోజులు, 15 సిట్టింగులు**



న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ నెల 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా వెల్లడించారు. డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ మరుసటి రోజే పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతుంది. క్రిస్మస్ పండుగకు మూడు రోజుల ముందు డిసెంబర్ 22న సమావేశాలు ముగియనున్నాయి. ఈ సమావేశాల్లో ఐపీసీ, సీఆర్‌పీసీ , ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోంశాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదేవిధంగా పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్‌ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరుగనుంది. వాస్తవానికి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రతి ఏడాది నవంబర్ మూడో వారంలో ప్రారంభమై క్రిస్మస్ పండుగకు ముందు ముగుస్తాయి. కానీ, ఈసారి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది. ఎప్పటిలాగే క్రిస్మస్ పండుగకు ముందు సెషన్ ముగియనుంది.

## మానవత్వం సిగ్గుపడే సంఘటనలు జరుగుతున్నాయి..

**కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు**

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు అవినీతి అంటే గాలి, నీరు లాంటిదని.. వాళ్ల ఎన్నో కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. టైలర్ కన్హయ్యాలాల్ హత్యను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ హయాంలో మానవత్వం సిగ్గుపడే సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదుల పట్ల కాంగ్రెస్ సానుభూతి తెలుపుతోందని, అందుకే ఇలాంటి దారుణ ఘటనలు వారి హయాంలోనే చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "మేవార్ లేకుండా రాజస్థాన్ వారసత్వం, సంస్కృతి, చరిత్ర పూర్తి కాదు. మేవార్ నేల భారతమాత నుదుటిపై తిలకం లాంటిది. అయితే.. ఈ భూమి కాంగ్రెస్ కన్ను పడినప్పుడల్లా, దాని ఆత్మగౌరవం తీవ్రంగా దెబ్బతింటూ వచ్చింది. కాంగ్రెస్ హయాంలో ఎన్నో దారుణ సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఉదయ్‌పూర్‌లో టైలర్ కన్హయ్యాలాల్‌పై జరిగిన ఉగ్రవాద ఘటన.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద మచ్చ. ఉగ్రవాదుల పట్ల కాంగ్రెస్ సానుభూతి చూపుతోంది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉ ండటం వల్లే.. ఉదయ్‌పూర్‌లో ఇంత దారుణమైన ఘటన జరిగింది" అని పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం బంగారాన్ని కూడా కొల్లగొట్టడంలో నిమగ్నమైందని.. మరి ఈ బంగారాన్ని బంగాళాదుంపల నుంచి తీశారా లేక మరెక్కడ నుంచి తీసుకున్నారో తనకు తెలియదని పరోక్షంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.



స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS — SNEHA CLUB — PAY BACK TO SOCIETY
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 9.25% | 9.75 % |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# అమరవీరుల ఆశయాలే లక్ష్యంగా పోరాడుదాం

నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి :సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా



అమరవీరుల వర్ధంతి వారోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లా పాములపాడుమండలం వెంపెంట గ్రామంలో అమరవీరుల వర్ధంతి సభ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగింది. వేంపెంట గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం చంద్ర పుల్లారెడ్డి స్తూపానికి పూలమాలలు వేసి జండా ఆవిష్కరణ చేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నందికొట్కూరు కార్యదర్శి మజీద్ మియ్యా సభధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, ఈదేశ విముక్తి కోసం జరుగుతున్న పోరాటంలో అనేకమంది విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారన్నారు. బూటకపు ఎన్కౌంటర్లలో, ప్రభుత్వాలు పాలకులు ప్రయోగించిన రాజ్య హింసలో, దోపిడీ ముఠాల గుండాల చేతులలో హత్య గావించబడిన అనేకమంది విప్లవకారులు ఈ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈదేశంలో నూతన ప్రజాస్వామ్యక విప్లవాన్ని నిర్మించాలని నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమంలో అనేకమంది విప్లవ వీరులు వర్గ సమాజ నిర్మూలన కోసం పోరాడారన్నారు. ప్రస్తుతం దేశంలో హిందూ మతోన్మాద బిజెపి పాసిస్టు పాలనను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకమైన దొరపాలన కొనసాగుతుందన్నారు. ఈదేశంలో ఉన్న ప్రధాన సమస్య భూమి సమస్యతో పాటు బువ్వ లేని వారికి బువ్వ కావాలని, కట్టుకోవడానికి బట్టకావాలని, ఉ ండటానికి ఇల్లు కావాలని, చదువుకోవడానికి విద్య కావాలని, మెరుగైనటువంటి వైద్య సౌకర్యాలు కావాలని పోరాడుతున్న అనేకమంది విప్లవకారులను అణచివేసేటువంటి కుట్రలను ప్రభుత్వాలు పాలకులు చేస్తున్నారన్నారు. ప్రజల తరపున, పేదల తరపున, రైతాంగం తరపున మాట్లాడే వారిని జైల్లో నిర్బంధిస్తున్నారన్నారు. బూర్జువాలకు, భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా తిరుగుబాటులకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలే లక్ష్యంగా పోరాడి ఈ దేశంలో విప్లవాన్ని సాధించాలన్నారు. ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో నూతన వ్యవస్థను స్థాపించాలన్నారు. విశాఖపట్నంలో ఉన్న ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అదాని సంస్థలకు లక్షల కోట్ల రూపాయల విశాఖ ఉక్కును వేలకోట్లకు కేటాయించడం సమాజం కాదని విభజన హామీల్లో భాగంగా కడవలో ఉక్కు పరిశ్రమంలో ఏర్పాటు చేసి రాయలసీమలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి మనెమ్మ, పీ డీ ఎస్ యూ రాష్ట్రఉపాధ్యక్షుడు ఆది, ఐ ఎఫ్ టి యు నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయకులు, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, లాజరన్, వెంకటేశులు, చురిబీ,లక్ష్మీదేవి, పీ డీ ఎస్ యూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు కర్నూలు జిల్లా అధ్యక్షుడు అఖండ, జిల్లా కోశాధికారి సాయి ప్రకాష్ రామకృష్ణ గ్రామ నాయకులు ఆనందరావు, అబ్రహాం, నేమిలయ్య, నాగేశ్వరరావు, ప్రసాద్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యాన్ని ఇంటి ముంగిట్లోకి తెచ్చిన గొప్ప వ్యక్తి సీఎం జగనన్న: ఎమ్మెల్యే వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : విజయ వాడ పశ్చిమ నియోజక వర్గంలోని 34,38, 49,56 డివిజన్లలో 4 సచివాల యలలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు. సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్నా ప్రజలకు మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారోపర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సందర్శించడంజరిగిందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో క్యాంపులు విజయవంతంగా సాగుతున్నాయన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి టెస్టులు చేస్తున్నారన్నారు. వారికి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాటిని త్వరితగతిన నయ్యం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఆసుపత్రులకు ఇక్కడ నుండి రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని గొప్ప లక్ష్యంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. దేశంలోనే వైద్యాన్ని ఇంటి ముంగిట్లోకి తెచ్చిన గొప్ప మానవతా వాది జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రజలు ఈ క్యాంపులను సద్వినియోగ పరుచుకోవాల న్నారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి , ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బండి పుణ్యశీల,బుల్లా విజయ్,. వాసాబాబు, రబ్బానీ,గురునాయుడు,.బోమ్మ మధు.,పాశం శివ,కటన్ కరిముల్ల తదితర కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయ కులూ కార్యకర్తలు అభిమానులు తదితరులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు నగర పాలక సంస్థ అధికారులు సచివాలయం సిబ్బంది,ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "జగనన్నకు చెబుదాం"



నందిగామప్రజాపాలన ప్రతినిధి : పట్టణ పరిధిలో ది. 10.11.2023వ తేదీ ఉదయం 10.00 గం.ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు మండల పరిషత్ కార్యాలయం నందు "జగనన్నకు చెబుదాం" అనే కార్యక్రమము నిర్వహించబడుచున్నది. ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ %డ% మేజిస్ట్రేట్ డిల్లీ రావు మరియు శాసన సభ్యులు డా. మొండితోక జగన్మోహన్ రావు హాజరగును. కావున సదరు కార్యక్రమమునకు నందిగామ పురపాలక సంఘ చైర్ పర్సన్ మండవ వరలక్ష్మి , వైస్ చైర్ పర్సన్స్, కౌన్సిల్ సభ్యులు మరియు కో-ఆప్షన్ మెంబర్లు అందరూ పాల్గొనవలసినదిగా కోరడమైనది. కావున సదరు కార్యక్రమమునకు ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా వారు అందరు తప్పక హాజరు కావలిసినదిగా కోరడమైనది.

## ఘనంగా మునిరాజ్ జన్మదిన వేడుకలు



కనిగిరి : ప్రజాపాలన ప్రతినిధి :కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం కొవిలంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ కు అత్యంత సన్నిహితులు, బెంగుళూర్ బి టిఎం లేఅవుట్ అధినేత మా శ్రేయోభిలాషి, ఆప్తులు అయినటువంటి ముని రాజ్ జన్మదిన వేడుకలు గురువారం బెంగళూరులోని బుజ్జి బ్రదర్స్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మునిరాజ్ కు మునిరాజ్ మిత్రబృందం దుశ్యాలతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమీర్, సంగిశెట్టి పీరయ్య, శ్రీకాంత్, మహేంద్ర, షాజిద్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## పలు మండలాల్లో పరామర్శలో పాల్గొన్న ఎంజీఆర్

**మృతి చెందిన కుటుంబాలికి 15,000/- వేలు ఆర్థిక సహాయం అందించిన ఎంజీఆర్**



పాత పట్నంప్రజాపాలన ప్రతినిధి :ఎల్ ఎన్ పేట మండలం ముంగెనపాడు గ్రామానికి చెందిన ఎంజీఆర్ యువసేన సభ్యుడు మక్కా రమణ భార్య కీ" శే " మక్కా ప్రభావతి గర్భ ప్రసవం సమయంలో తీవ్ర రక్తస్రావంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎంజీఆర్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. హిరమండలం మండల కేంద్రానికి చెందిన కారుణ్య రాజు ఇటీవలే ద్విచక్ర వాహనంపై వెళు తుండగా యాక్సిడెంట్లో మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంజిఆర్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు పరిష్కార వేదిక లోకదాలత్..

**న్యాయ సేవా దినోత్సవ సమావేశంలో జిల్లా జడ్జి ఏ వాసంతి వెల్లడి**



పిఠాపురం, ప్రజాపాలన ప్రతినిధి : కోర్టులో పెండింగ్ కేసులో పరిష్కార వేదిక లోక్ అదాలత్ అని పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఏ.వాసంతి అన్నారు. గురువారం పిఠాపురం కోర్టుల ఆవరణలో జరిగిన న్యాయ సేవా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు పరిష్కారానికి లోక్ అదాలత్ సరైన మార్గమని సూచించారు. బడుగు బలహీన వర్గాల వారికి ఎస్సీ, ఎస్టీ ,స్త్రీలు, వికలాంగులు కొరకు ఉచిత న్యాయం కోర్టు ద్వారా పొందవచ్చని తెలియజేశారు. ఆదాయం తక్కువ ఉన్నవారు ఉచిత న్యాయం పొందవచ్చుని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్రీ లీగల్ సర్వీసెస్ ఉద్దేశ్యం, చట్టాలపై అవగాహన, తదితర అంశాలపై కచ్చిదారులకు అవగాహన కల్పించారు. సీనియర్ సివిల్ చర్చ్ కె.మాధవి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు స్థానికంగా పరిష్కరించుకుని అక్కడ పరిష్కారం కానీ అత్యవసర సమయంలో మాత్రమే కోర్టును ఆశ్రయించాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని తద్వారా ఖర్చులు, కాలయాపన లేకుండా ,మీ వాజ్యం కోర్టులో పరిష్కారం అవుతుందని ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె అన్నారు అనంతరం కోర్టు హాల్ నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచుతూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగా రాజారావు, జిల్లా కోర్టులు ఏపిపి ఏకే వై రెడ్డి, ఏజిపి శాఖ నాగేశ్వరరావు, ఎస్ ఎం ఆలీ, బివిఎస్ఎన్ రాజు ,బాదం ఈశ్వర్ బాబు, ముమ్మిడి శ్రీను, రెడ్డిపల్లి సీతన్న కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4 రోజులు మాత్రమే టపాకాయల దుకాణాలకు అనుమతులు



రైల్వే కోడూరు :ప్రజాపాలన ప్రతినిధి :అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు సర్కిల్ పరిధికి సంబంధించి టపాకాయ దుకాణాలకు నవంబర్ 9వ తేదీ నుండి నాలుగు రోజులు వరకు మాత్రమే లైసెన్సులు ఇవ్వడం జరిగిందని మొత్తం సర్కిల్ పరిధిలో 67 దుకాణాలకు లైసెన్స్ ఇవ్వడం జరిగిందని రైల్వే కోడూరులో 44, చిట్వేలి లో 12, ఓబులవారిపల్లి 11 దుకాణాలకు మాత్రమే లైసెన్స్ ఇవ్వడం జరిగిందని వారు మాత్రమే ఒకే సముదాయంలో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అచ్చట కాకుండా ఇతర ప్రదేశాలలో అమ్మినట్లయితే చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. రైల్వేకోడూరు ఎస్.ఎఫ్.ఓ విజయ్ కుమార్ పత్రిక విలేకరులకు తెలియజేశారు. అలాగే టపాకాయ దుకాణదారులు తీసుకోవలసిన చర్యల గురించి నియమ నిబంధనల గురించి ఆయన వివరించారు. 200 లీటర్ల నీళ్ల డ్రమ్ములను నాలుగు బకెట్ల ఇసుక ను షాపుకు దగ్గర ఉంచుకోవాలని షాపుకు షాపుకు పది అడుగుల దూరము ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. నాలుగు రోజులు ముగిసిన అనంతరం ఏ ఇతర చోట తపాకాయలు అమ్మ రాదని అట్లు అమ్మిన యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. అలాగే టపాకాయల వినియోగదారులకు కూడా ఆయన సూచనలు తెలియజేశారు ఇంటి వద్ద టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొన వలెనని పొడవాటి సాంబ్రాణి కడ్డీలతో కాల్చుకొనవలెను ఉన్ని దుస్తులను మాత్రమే ధరించవలెను కాల్చేటప్పుడు పక్కనే ఒక బకెట్ నీళ్లు ఒక బకెట్ ఇసుకను ఏర్పాటు చేసుకోనవలెనని చిన్నపిల్లలను దూరముగా ఉంచాలని టపాకాయలు కాల్చిన అనంతరం సబ్బుతో చేతులు బాగా కడుక్కోవాలి ఇలా పలు జాగ్రత్తలు పాటించాలని సూచనలు ఇచ్చారు. టపాకాయలు కాల్చగా మిగిలినట్లయితే వాటిని ఎక్కడైనా ఊరికి దూరంగా పారావేయాలని ఇంట్లో గాని మిద్దెల పైన కానీ ఎండకు కానీ ఉంచినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి పారవేయాలని తెలిపారు.

## అర్హులైన వారందరికీ పెన్షన్ ఇవ్వాలని జరుగుతున్న సదస్సులో అందరూ పాల్గొనాలని కరపత్రాల పంపిణీ.



విజయవాడ. ప్రజాపాలన ప్రతినిధి : వృద్ధాప్య, వితంతువు, పెన్షన్లను 3 వేల నుండి 6 వేలకు పెంచాలని, దివ్యాంగుల పెన్షన్ 3000 నుండి 7 వేలకు పెంచాలనిహా కోరుతూ ది.10-11-2023 శుక్రవారంహా హనుమంతరాయ గ్రంథాలయంలోహాహా జరిగే అర్హులైన పెన్షన్ దారుల సదస్సులో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఐ 50వడివిజన్ శాఖ, ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, 50వ డివిజన్ సహాయ కార్యదర్శి పిట్ట అప్పారావు, మోకా దుర్గారావు, సయ్యద్ అకీం, పోలాసి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ ఫాల్ డ్రైన్ లో పడి మృతి చెందిన బాలుడి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేట రైల్వే పట్టాల క్రింద ఉన్నటువంటి అవుట్ ఫాల్ డ్రైన్ లో గురువారం నాడు అరు సంవత్సరాల వయస్సు గల సులేమాన్ అష్రఫ్ అనే బాలుడు ప్రమాదవశాత్తు కాలువ లో పడి మృతి చెందాడు. మృతి చెందిన బాలుడి మృతదేహాన్ని వెలికితీసినన్నంతరం బాలుడి మృతదేహం వద్దకు వెళ్లి నివాళులర్పించి మాజీ మంత్రివర్యులు, పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు బాలుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా ను ఇవ్వవలసిందిగా ప్రభుత్వ అధికారులకు సూచించారు. అనంతరం అవుట్ ఫాల్ డ్రైన్ కి రక్షణ గోడ నిర్మించాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుంద్కర్ కి విజ్ఞప్తి చేసారు.. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ స్వపిణి దినకర్ పుంద్కర్ , 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ ఆర్షద్ అకీబ్, రాయన నరేంద్ర , వాసా ఆదినారాయణ బాబు, రబ్బానీ, గురునాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## 10 వ వార్డు నందు మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటన



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి : పట్టణ పరిధిలోని 10 వ వార్డు నందు గురువారం నాడు మున్సిపల్ కమిషనర్ .జయరాం పర్యటించారు. వార్డులోని వీధులలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో జరుగుచున్న ఇంటింటి సేకరణ పరిశీలించి 100 శాతం చెత్త సేకరణ జరగాలని సూచించారు. స్థానిక యన్. టి. ఆర్ రోడ్డు, కృషి కాలేజ్ రోడ్డు, బజాజ్ షో రూమ్ ఎదురు రోడ్డులలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. పట్టణములో అన్నీ వార్డు ల రోడ్ల మీద, కాలవలలో చెత్త, వ్యర్థాలు కనిపించడానికి వీలు లేదు అని పారిశుద్ధ్య కార్మికులను ఇంటింటి నుండి నిర్దేశించిన సమాయములోనే ప్రతి రోజు చెత్త సేకరణ చేయాలని అని అన్నారు. మురుగు నీటి కాలవలలో ఎప్పటికప్పటికి పూడిక తొలగించి సున్నం, బ్లీచింగ్ చలించాలని, దోమల వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమములో వార్డు ఇంచార్జ్ సుబ్బారావు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గత 9 సంవత్సరాలలో రికార్డు స్థాయి నియామకాలను చేపట్టిన భారతీయ రైల్వేలు

సికింద్రాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగ కల్పనలో భారతీయ రైల్వేలు ప్రపంచంలోకెల్లా ఒకటైన అతిపెద్ద సంస్థ. ఇటీవలి కాలంలో సిబ్బంది నూతన నియామకం కోసం అనేక చర్యలను చేపట్టింది. భారతీయ రైల్వేలు గడచిన 9 సంవత్సరాలలో అనగా 2014 నుండి ఇప్పటి వరకు రైల్వేలోని వివిధ విభాగాలలో దాదాపు 4,99,000 మంది అభ్యర్థుల నియమాకం ద్వారా వార్షిక సగటు 50,000 కంటే అదనపు సంఖ్యలో నియమాకాలను చేసింది. వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఇది చాలా ముఖ్యమైన ప్రక్రియ, ఎందుచేతనంటే ఈ కాలంలో దాదాపు రెండు సంవత్సరాలలో భారతదేశం అంతటా కూడా కోవిడ్-19 మహమ్మారికి గురైనప్పటికి ఈ నియమాకాలను సజావుగా చేపట్టింది. వాస్తవానికి , భారతీయ రైల్వేలు డిసెంబర్ 2020 నుండి జూలై 2021 మధ్య కొత్త అభ్యర్థులను నియామకం చేయడానికి ప్రపంచంలోనే అతిపెద్ద కంప్యూటర్ ఆధారిత పరీక్ష (ఆన్‌లైన్) నిర్వహించడం ద్వారా ఈ ఎంపిక ప్రక్రియలో సంపూర్ణ పారదర్శకతను సాధించింది. ఈ ఎంపికలో భారతదేశంలోని 402 నగరాల్లోని 1,277 కేంద్రాల్లో దాదాపు 2.3 కోట్ల మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇంతేకాకుండా అభ్యర్థులందరికీ సముచిత అవకాశం కల్పించేందుకు 15 భాషల్లో పరీక్షలు నిర్వహించారు. మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, సిగ్నల్స్ %ఊ% టెలికమ్యూనికేషన్స్ మొదలైన వివిధ విభాగాల్లో అసిస్టెంట్ లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, ట్రైన్ మేనేజర్లు, జూనియర్ ఇంజనీర్లు, టెక్నీషియన్లు, కమర్షియల్ క్లర్కులు, ట్రాక్ మెయింటైనర్, పాయింట్స్‌మన్, అసిస్టెంట్ వంటి వివిధ కేటగిరీల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించారు. గత సంవత్సరంలోనే భారతీయ రైల్వే దాదాపు 1.5 లక్షల మంది అభ్యర్థులను నియమించింది . ఈ నియామకాలు రైల్వేలు అందించే ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు అయితే, భారతీయ రైల్వేలు తద్వారా అనేక పరోక్ష ఉద్యోగాలను కూడా సృష్టించాయి. ఉదాహరణకు, నగటున, 1 కి.మీ ట్రాక్‌ను నిర్మించడం వల్ల సంవత్సరానికి దాదాపు 33,000 పనిదినాలు లభిస్తాయి. అంటే రోజుకు దాదాపు 90 రోజుల ఉపాధి కలుగుతున్నది . గడచిన సంవత్సరంలో, భారతీయ రైల్వే తన పరిధిలో సుమారు 5,600 కి.మీల ట్రాక్‌ను నిర్మించడం ద్వారా రోజుకు దాదాపు 5,06,301 పనిదినాలను కల్పించింది. దీనితో పాటు ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్ (ఓ.ఎచ్.ఈ), సిగ్నలింగ్, ఉత్పత్తి యూనిట్లు (పి.యూ.న్) మరియు పి.ఎన్.యూలు, స్టేషన్ పునరాభివృద్ధి పనులు వంటి భారీ స్థాయిలో ఇతర మౌలిక సదుపాయాల పనులపై భారతీయ రైల్వే నిరంతరం కృషిచేస్తోంది. దీని ద్వారా, ఒక సంవత్సరంలో దాదాపు 10 లక్షల పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయి. భారతీయ రైల్వేలు అందించే మరో ప్రధాన పరోక్ష ఉపాధి కల్పన ద్వారా ఆర్థిక వ్యవస్థపై గుణాత్మక అభివృద్ధి ప్రభావం కలిగి ఉంటున్నది. భారతీయ ఆర్థిక వ్యవస్థలో ఉపాధి కల్పనపై రైల్వే మౌళిక సదుపాయాల కల్పన పనుల ప్రభావం దాదాపు 3.5 రెట్లు ఎక్కువగా ఉందని అంచనా వేయబడింది. ఇది వివిధ రంగాలలో ( అంటే , 3.5 %ఇ% 10 లక్షలు ) దాదాపు 35 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించడాన్ని సూచిస్తుంది. వాస్తవానికి, ఈ ఏడాది భారతీయ రైల్వేలకు రికార్డు స్థాయిలో మూలధన వ్యయం పద్దు కింద రూ. 2,50,000 కోట్లు కేటాయించబడినది. గత ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం యొక్క కేటాయింపు అత్యధికం. తద్వారా ఆర్థిక వ్యవస్థలో అదనపు ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ఇది ఖచ్చితంగా సహాయపడుతుంది.

## డాక్టర్ కడియాల హాస్పటల్ ప్రాంగణంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడియాల రమేష్ జన్మదిన వేడుకలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 9 (ప్రజా పాలన ప్రతినిధి. )నరసరావుపేట టౌన్ టిడిపి అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు సోదరుడు డాక్టర్ కడియాల రమేష్ బాబు జన్మదిన వేడుకలు కడియాల హాస్పిటల్ ప్రాంగణం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగాయి. గురువారం డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు నరసరావుపేట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడియాల రమేష్ బాబు జన్మదిన వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , నరసరావుపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య , డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , సీనియర్ నాయకులు మీరావలి , పార్లమెంట్ ఆఫీస్ ఇంచార్జ్ గొట్టిపాటి జనార్దన్ బాబు , కిరణ్ , మరియు నరసరావుపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండరు నోటీస్ నెం.DRM/Works /BZA/28/2023 తేది: 07.11.2023 PUB/1232

భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు ప్రతి దానికి ఎదురుగా తెలిపిన తేదిన మరియు 15.00 గం.లు వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 01. టెండరు నెం. E-15-Central-BZA-2023: పని పేరు: SW-I) BZA డివిజన్: BZA-GDR సెక్షన్: DEN/Central/ BZA అధికార పరిధిలోని ADEN/BPP సబ్-డివిజన్‌లోని వివిధ లోకేషన్ల వద్ద 10.6 కి.మీ. పొడవు కొరకు TRR(P) & PQRS ద్వారా 14.292 కి.మీ. మరియు TRT ద్వారా 14.293 కి.మీ. మొత్తం 28.585 కి.మీ. పొడవు కొరకు-TSR(P). SW-II) BZA డివిజన్: BZA-GDR సెక్షన్: DEN/Central/ BZA అధికార పరిధిలోని ADEN/BPP సబ్-డివిజన్‌లోని వివిధ లోకేషన్ల వద్ద 5.828 కి.మీ. పొడవు కొరకు TRR(S) & TRT ద్వారా 3.613 కి.మీ. మరియు మ్యాన్యువల్ ద్వారా 3.612 కి.మీ. మొత్తం 7.225 కి.మీ. పొడవు కొరకు- CTR(S). కాల పరిమితి: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ.51860198/-, బయానా: రూ.409300/-, ముగింపు తేది: 01.12.2023.

క్ర.సం. 02. టెండరు నెం. E-16-Central-BZA-2023: పని పేరు: GDR-BZA-VSKP సెక్షన్: DEN/Central/BZA అధికార పరిధిలోని సెస్ మరమ్మత్తు పనులు. కాల పరిమితి: 08 (ఎనిమిది) నెలలు, టెండరు విలువ: రూ.17963747/-, బయానా: రూ.239800/-, ముగింపు తేది: 01.12.2023.

క్ర.సం. 03. టెండరు నెం. E-17-Central-BZA-2023: పని పేరు: SW-I: BZA డివిజన్: EE స్టేషన్ వద్ద 3 మీ.ల వెడల్పుతో నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌తో ప్రస్తుతమున్న రైల్ టైప్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క రీప్లేసింగ్. SW-II-W-BZA డివిజన్: PRH స్టేషన్ వద్ద ప్రస్తుతమున్న పాత FOB బదులుగా 3 మీ.ల గ్యాంగ్ వేతో నూతన FOB యొక్క నిర్మాణం. కాల పరిమితి: 09 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ: రూ.35738265/-, బయానా: రూ.328700/-, ముగింపు తేది: 01.12.2023.

క్ర.సం. 04. టెండరు నెం. E-21-Bridges-BZA-2023 పని పేరు: ADEN/BR/N/BZA అధికార పరిధి క్రింద SSE/Br-II/RJY సెక్షన్‌లో వంతెన నెం. 248ఎ (రైల్- సహిత రోడ్ బ్రిడ్జ్) యొక్క గాల్వనైజ్డ్ స్టీల్ హ్యాండ్ రైలింగ్‌తో ప్రస్తుతమున్న పాడైపోయిన RCC రైల్ హ్యాండ్ రైలింగ్ యొక్క రీప్లేస్‌మెంట్ మరియు గాల్వనైజ్ మెంబర్స్‌తో క్రోకోడైల్ జాయింట్స్ & సెకండరీ జాయింట్స్ మరియు రోడ్ వే యొక్క ఫుట్ పాత్ యొక్క ప్రస్తుతమున్న పాడైపోయిన సపోర్టింగ్ స్ట్రక్చర్ యొక్క రీప్లేస్‌మెంట్. కాల పరిమితి: 06 (ఆరు) నెలలు, టెండరు విలువ: రూ.76584498/-, బయానా: రూ.532900/-, ముగింపు తేది: 20.11.2023.

క్ర.సం. 05. టెండరు నెం. E-48-East-BZA-2023 పని పేరు: SW I: GDV- స్టేషన్‌కు పంప్ హౌస్ నుండి GDV కాలనీ వరకు తుప్పు పట్టిన G.I పైప్ లైన్‌కు మరమ్మత్తులు మరియు పంప్ హౌస్‌కు మరమ్మత్తులు. SW II: BZA డివిజన్: RMV-GDV సెక్షన్‌లో LC No's 1, 12, 16, 18, 20, 22, 24, 27, 29, 31, 32, 38, 41, 42, 43, 45, 46, 47, 48, 49, 50, 51 వద్ద LC గేట్స్ రోడ్ ఉపరితలముకు మరమ్మత్తులు. SW III: ADEN/BVRM సబ్ డివిజన్ క్రింద SSE/Works/BVRM సెక్షన్‌లో LC 92 & 93 నుండి రోడ్ లింక్ మరియు UNDI-BVRM & BVRM-NS సెక్షన్స్‌లో LC's 3, 4, 10, 11, 14A, 15, 18, 21, 25 & 26 (మొత్తం 10 నెం.లు) వద్ద రోడ్ ఉపరితలముకు మరమ్మత్తులు. SW IV: GDV-MTM: RMV-GDV సెక్షన్‌లో LC'S 9, 12, 14, 16, 18, 20, 22, 24, 27, 28, 29, 31, 32, 38, 41, 42, 45, 46, 47, 48 & 49, GDVKKLR సెక్షన్‌లో L.C.Nos. 51, 52, 55, 57, 62, 65, 66, 67, 69, 71, 72, 74, 76, 77, 79, 81 & 82 మరియు GDV-MTM సెక్షన్‌లో LC Nos. 1, 3, 5, 7, 8, 11, 12, 16, 17, 20, 22, 23, 24, 26, 31, 32, 33, 34, 35, 37, 38, 39, 40, 42, 43 & 44కు విండోస్ రీప్లేస్‌మెంట్ మరియు విండోస్, డోర్స్‌కు ఫ్లై ప్రూఫ్ మెష్, బోర్ పంపులు ఏర్పాటు చేయుట. కాల పరిమితి: 09 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ: రూ.18704224/-, బయానా: రూ.130200/-, ముగింపు తేది: 28.11.2023.

1) కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణను గమనించుటకు టెండరు ముగింపు తేదికి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in"ను దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.

A1697 డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.


## టిడిపి నాయకుల సమావేశం

ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: బద్వేల్ నియోజకవర్గం లో ఎన్నికల పరిశీలకుడు రామకృష్ణారెడ్డి గురువారం పోరుమామిళ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బద్వేల్ తెలుగుదేశం అభ్యర్థి రోషన్న, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నగిరి భైరవప్రసాద్, సీనియర్ నాయకుడు రామ సుబ్బారావు, పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, సీతా వెంకటసుబ్బయ్య,టౌన్ అధ్యక్షుడు మస్తాన్,చెరుకూరి రవి, రంగసముద్రం సుబ్బారావు నాయకులు, బొజ్జ రాజగోపాల్ బొజ్జొ చిన్న దాసరి పల్లె పాల్ కమలాపురం ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ సగిలి రవి మొలతాటి దానం మల్లయ్య గోవన్న కార్యకర్తలతో కలిసి సమాలోచన చేయడం జరిగింది.

## టీడీపీ, జనసేన పొత్తుల విషయంలో మరో కీలక అడుగు..

(మొదటి పేజీ తరువాయి)

.రైతులకు ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చేవరకూ పోరాటం చేయాలని నిర్ణయించారు%ొా%రోడ్లు,మద్యం,విద్యుత్ చార్జీల పెంపు,ఇసుక పై పోరాటాలు%ొా%ఇలా ప్రతి 15 రోజులకూ ఒక సమస్యపై ఉద్యమం చేయాలని జేఏసీ సమావేశంలో నిర్ణయించారు. బీసీలపై దాడులకు నిరసనగా కార్యక్రమాలు, ఓటర్ జాబితాలో అక్రమాలపై కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగుల సమస్యలు, యువతకు సంబంధించిన అంశాలపైనా కలిసి ముందుకెళ్లాలని జేఏసీ సమావేశంలో నిర్ణయించారు.

**ఇప్పుడు మినీ, తర్వాత ఫుల్ మేనిఫెస్టో..**

కొంతకాలంగా టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో పై రకరకాల ప్రచారం జరుగుతుంది. రాజమండ్రి లో జరిగిన జేఏసీ సమావేశంలో మేనిఫెస్టోపై చర్చించారు. నవంబర్ ఒకటో తేదీన మేనిఫెస్టో విడుదల చేస్తామని స్వయంగా నారా లోకేష్ ప్రకటించారు. అయితే చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడం, పవన్ కళ్యాణ్ అందుబాటులో లేకపోవడం తో అది కాస్తా వాయిదా పడింది.

## ప్రజలకు సమగ్ర సమాచారంతో రాష్ట్రవ్యాప్త పర్యటన: మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని



విజయవాడ, నవంబర్. 9 : ఎస్.సి. ఎస్.టి. బి.సి.లు, మైనారిటీలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, వంటి వివిధ వర్గాల ప్రజలు పొందిన ప్రయోజనాలపై ఆయా వర్గాల ప్రజలకు మీడియా కు సమగ్ర సమాచారం ఇవ్వడం కోసం రాష్ట్రవ్యాప్తంగా తాము పర్యటించనున్నామని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు . సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం చేపట్టిన పాలనా సంస్కరణలు,అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పరిశ్రమలు వంటి అంశాలపై పూర్తి సమాచారం కూడా అందచేస్తామని ఆయన వెల్లడించారు."మళ్ళీ జగనే ఎందుకు రావాలి"అనే అంశం పై ప్రజలకు, మీడియాకు పూర్తి వివరాలు అందుబాటులోకి తెచ్చేందుకు తమ పర్యటన దోహద పడుతుందని ఆయన తెలిపారు. దీని గురించి వీలైనంత వరకు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ నెల 16 నుంచి రాయల సీమ జిల్లాల్లో పర్యటించనున్నట్టు వెల్లడించారు. సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సంవత్సర కాలంలో చేపట్టిన కార్యక్రమాలు వివరిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది నవంబర్ 10 వ తేదీన తాము చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రెస్ అకాడమీ పేరును "మీడియా" అకాడమీ గా మార్పు చేయాలన్న తమ సూచనను పరిగణన లోకి తీసుకుని సంస్థ పేరును "ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ" గా మార్చి నందుకు ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి కి ఆయన కృత్ఞతలు తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు వీలుగా ప్రత్యేకంగా జర్నలిజం లో డిప్లమో కోర్సును రూపొందించి,అతి సాధారణ ఫీజు తో నాగార్జున యూనివర్సిటీ తో కలిసి నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కోర్సు పూర్తయి విద్యార్థులంతా పరీక్షలు కూడా పూర్తి చేశారన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాన్ని పెంచడం లో భాగంగా ప్రతి శనివారం ప్రత్యేక అంశాల పై ప్రముఖులతో "ఆన్ లైన్ క్లాసులు" నిర్వహించడం జరిగిందన్నారు. 28 వారాల పాటు వివిధ అంశాల పై ప్రముఖ రచయితలు, ప్రొఫెసర్లు, ఉన్నత అధికారులు, రాష్ట్ర మంత్రులు, సీనియర్ పాత్రికేయులు ఆన్ లైన్ క్లాసుల లో ప్రత్యేక ప్రసంగాలు చేశారని ఆయన వెల్లడించారు.వివిధ జిల్లాల్లో తాము పర్యటించిన సందర్భాల్లో జర్నలిస్టు యూనియన్లు అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు కోరుతూ ఇచ్చిన విజ్ఞాపనలు ప్రభుత్వానికి అందించామని, ఆయా అంశాల పై ప్రభుత్వం స్పందించి తగు నిర్ణయాలు తీసుకుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి నిర్ణయించడం జర్నలిస్టులందరికీ మేలు చేస్తుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## వైసీపీ నుంచి జనసేనలోకి భారీ చేరికలు



నరసాపురం, నవంబర్ 9 (ప్రజా పాలన ప్రతినిధి) :జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, రాష్ట్ర జనసేన- తెదేపా సమన్వయ కమిటీ సభ్యులు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు. గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు, బొమ్మిడి నాయకర్ నాయకత్వం పట్ల ఆకర్షితులైన పట్టణంలోని 30వ వార్డుకు చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వందమంది వైసీపీ కార్యకర్తలు కొల్లబత్తుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరారు. జిల్లెళ్ళ సుధీర్, పాలపర్తి బాలు, వడ్లపాటి జాని, రొక్కం ధనుంజయ, కొల్లాబత్తుల ప్రేమ్ కుమార్, మేడితి రవీందర్, దీపాటి శేషు, దీపాటి సూర్యతేజ, బుడితి రాజేష్, ఉల్లంపర్తి శేఖర్, వడల డేవిడ్, కటిక కృష్ణ, వై. పవన్ కుమార్, వై. అరుణ్ తదితరులు వందమంది జనసేనలో చేరగా బొమ్మిడి నాయకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు స్థాపించబడిన పార్టీ అని అన్నారు. రానున్న ఎన్నికలలో పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, వలవల నాని, బందెల రవీంద్ర, వాతాడి కనకరాజు, బొమ్మిడి సునీల్, నిప్పులేటి తారక రామారావు, గంటా కృష్ణ, బందెల ఎలీషా, వట్టిప్రోలు సతీష్, పిప్పళ్ల సుప్రజ, గణేశ్న శ్రీరామ్, కూనపరెడ్డి రామకృష్ణ, యాతం మహేష్, పోలిశెట్టి సాంబ, బళ్ళ హను మంతు, కుసుమ కిరణ్, నల్లి రాజేష్, గన్నాబత్తుల ప్రసాద్, పులపర్తి సత్యనారాయణ, రాంబాబు, గ్రంధి నాని, వల్లభరెడ్డి రామకోటి, మల్లిపూడి సత్యనారాయణ, దేవరపు బాబీ, కొప్పాడ కనకరాజు, వాటాల రామారావు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## 28వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



నరసాపురం, నవంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని చిన మామిడిపల్లి 28వ వార్డులో 46వ బూత్ పరిధిలో నిర్వహించారు. నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భవిష్యత్తు గ్యారంటీ ఇది బాబు షూరిటీ కార్యక్రమాన్ని వార్డులోని ఇంటింటికి తిరుగుతూ రైతులు, మహిళలు, యువతి యువకులకు అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న పథకాలను వివరించి భవిష్యత్తు గ్యారంటీ బాబు ష్యూరిటీ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో పార్టీకి విజయం చేకూర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు(బాబ్జి), బూత్ కన్వీనర్ ఉల్లంపర్తి సత్యనారాయణ, ఉల్లంపర్తి కౌశిక్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో ప్రతీ కుటుంబానికి మేలు




మొగల్తూరు, నవంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతీ కుటుంబానికి మేలుచేసి వారికి భరోసాగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం మొగల్తూరు గ్రామం పడమటిపాలెం సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సభలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను దళారీ వ్యవస్థ లేకుండా అమలు చేస్తున్నామని అన్నారు. పథకాల అమలులో నూరుశాతం పారదర్శకత పాటిస్తున్నామని ఓట్లకోసం కాదు అభివృద్ధికోసం పథకాలు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తల్లి గర్భంలో ఉన్న బిడ్డ నుండి వృద్ధుల వరకు ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పథకాలకు అర్హులుగా చేసామని అన్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ అధికారులను నియమించి ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకి చేరుస్తున్నామని గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో రూ. 23 కోట్ల 96 లక్షలు వివిధ సంక్షేమ పథకాల అర్హులకు ఇవ్వటం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాభత్తుల రవికుమార్, తన్నీడి గిరి, బర్రి వెంకన్న, గురుజు చిన్నకొండ, ఆదాం, బొక్క నాగరాజు, భాషా, రేవు నారాయణరాజు, కాకిలేటి ఆనంద్ కుమార్, గణపతి, మోటుపల్లి రాంభాస్కరరావు, ఎంపీడీవో బాబ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 10, నవంబరు 2023

# ఏమి చేశారని ఈ 'సామాజిక సాధికార' నాటకం!

బడుగు బలహీన వర్గాలకు ద్రోహం చేసిన వైసీపీ మంత్రులకు 'సామాజిక సాధికార బస్సు యాత్ర' చేసే అర్హత వున్నదా? ఆయా వర్గాలకు చేసిన ద్రోహం, పాపం ఈ బస్సు యాత్రతో తొలగిపోయి వారు తమను ఆదరిస్తారని వెర్రి భ్రమల్లో వున్నారు జగన్‌రెడ్డి. కానీ ఆయన మంత్రి వర్గంలో ఏ దళిత మంత్రికైనా స్వేచ్ఛగా, సొంతంగా నిర్ణయాలు తీసుకొనే పరిస్థితి ఉన్నదా? ఆ వర్గాల మంత్రులంతా సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వై.వి. సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆడమన్నట్లు ఆడే తోలు బొమ్మలు కాదూ? సొంత నిర్ణయాలు తీసుకోలేని మంత్రులు దళితులకు, బీసీలకు, మైనారిటీలకు ఎలా న్యాయం చెయ్యగలరు? ఉద్దేశాలు ఏమి ఉన్నా చివరికైతే ఈ బస్సు యాత్ర అట్టర్ ఫ్లాప్‌గా మిగిలింది. భారీ జన సమీకరణ కోసం అంగన్‌వాడీలు, మహిళా సంఘాలతో పాటు, జనాన్ని తరలించే ప్రయత్నాలు చేస్తున్నా ఎక్కడా మూడు నాలుగు వందలకు మించి జనం రావడం లేదు. ఆర్టీసీ బస్సులు పంపి, ప్రైవేటు పాఠశాలలకు సెలవులిచ్చి మరీ స్కూలు బస్సులు పెట్టినా, ఐసీడీఎస్, మెప్మా, సచివాలయ ఉద్యోగులను, అంగన్‌వాడీ కార్యకర్తలను, పొదుపు మహిళలను పథకాలు రావని వలంటీర్లతో బెదిరించినా జనం రావడం లేదు. భయపడి వచ్చినా నేతలు మాట్లాడుతుండగానే కుర్చీలు ఖాళీ అవుతున్నాయి. ఖాళీ కుర్చీలకే సోది వినిపిస్తున్నారు. ఆ సోది ప్రసంగాల్లో కూడా ఆర్భాటం తప్ప జగన్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు ఈ నాలుగున్నరేళ్లలో చేసిన సాయం ఏమిటో చెప్పలేకపోతున్నారు. సొంత పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలే ఈ మంత్రులనూ ఎమ్మెల్యేలనూ నిలదీస్తున్నారు. వైసీపీ అధికారంలోకి రావటానికి ఎస్టీ సామాజిక వర్గమే కారణమైనా తమకు వైసీపీలో ఏ మాత్రం గౌరవం లేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం జరిగిందని ఎలా చెబుతారని ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు. దాంతో దిక్కు తోచని వైసీపీ నాయకులు తమ ప్రసంగాల్లో చంద్రబాబును, లోకేష్‌ను, భువనేశ్వరిని విమర్శించేందుకే ప్రాధాన్యమిస్తున్నారు. యాత్ర ఎందుకు చేస్తున్నామో, సభ ఎందుకు పెట్టామో, ఏయే అంశాలపై మాట్లాడాలో అర్థంకాని స్థితిలో మంత్రులు ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన కులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసినా రూపాయి కూడా నిధులివ్వకపోవడం, వాటి ఛైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోవడానికి కనీసం కుర్చీలైనా లేకపోవడం, చాలా కార్పొరేషన్లకు కార్యాలయాలు సైతం లేకపోవడం వంటి అంశాల ప్రస్తావన వస్తుందేమోనని హడావుడిగా సభలు ముగించుకొని వెళ్ళిపోతున్నారు. కులం పేరున రాజకీయాలు నడిపి అధికారం చేజిక్కించుకొన్న రాజకీయ పార్టీ వైసీపీ. తాను అన్ని కులాలకు ముఖ్యమంత్రిని అన్న విషయాన్ని మర్చిపోయి ఒక కులానికే ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు జగన్ రెడ్డి. పదవులన్నీ రెడ్డి సామాజిక వర్గానికే ఇచ్చి రాష్ట్రాన్ని రెడ్డి అండ్ కో ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలు బయటికి రాకుండా నామినేటెడ్ పదవుల్లోను, ఉన్నత ఉద్యోగాల్లోను వారికే అవకాశం ఇచ్చారు. ఒకే సామాజిక వర్గానికి పదవులు ఇవ్వడమే మరి వారు చెప్తున్న సామాజిక సాధికారతనా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఉండాల్సిన 34శాతం రిజర్వేషన్లను 24శాతానికి పరిమితం చేశారు. వేలమంది బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా చేశారు. వారికి రిజర్వేషన్లు తగ్గించడం వల్ల 140 వెనుకబడిన కులాలకు అన్యాయం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్‌ప్లాన్ నిధులు రూ. 1.14 లక్షల కోట్లను దారిమళ్ళించి దోచుకున్నారు. ఈ వర్గాలకు ఉన్నత విద్య, విదేశీ విద్య అందకుండా చేశారు. కీలకమైన కార్పొరేషన్లు, సంస్థలకు ఛైర్మన్లుగా తమ సామాజిక వర్గం వారికే అవకాశం ఇచ్చారు. ఏపీఐఐసీ, ఫైబర్‌నెట్, డిజిటల్ కార్పొరేషన్, ఆర్టీసీ, ఏపీఎంఎస్‌ఐడీసీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, పౌర సరఫరాల కార్పొరేషన్, సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, ఆప్కాబ్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్పోర్ట్స్ అథారిటీ, ఏపీ మార్క్‌ఫెడ్, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్... ఇవన్నీ రాష్ట్రస్థాయిలో బలమైన, కీలకమైన కార్పొరేషన్లు. వీటికి చెందిన పదవులన్నీ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలకే చేరాయి. కానీ ఉన్నట్లు కూడా ఎవరికీ తెలియని, ఉన్నా ఎక్కడున్నాయో తెలియని కార్పొరేషన్లను ఏరి కోరి బీసీలు, ఎస్సీలకు అప్పగించారు. బీసీల్లోని 139 కులాల కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. వీటన్నింటినీ విజయవాడ గొల్లపూడిలో ఒక అపార్ట్‌మెంట్ తీసుకుని అందులో నింపేశారు. ఐదారు కార్పొరేషన్లకు కలిపి ఒక అధికారిని నియమించి ఒకరో ఇద్దరో ఆఫీసు సిబ్బందిని కేటాయించారు. నవరత్నాల కింద తమ కులం వారికి జరిగిన లబ్ధిని లెక్కేయడమే ఆ కార్పొరేషన్ల బాధ్యత. అంతే తప్ప నిధులూ లేవు, విధులూ లేవు. ఒక్క లబ్ధిదారుడిని ఎంపిక చేసే అధికారం కూడా వీటికి లేదు. దీంతో ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు నెలకోసారి కూడా అటువైపు రావడం లేదు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ, రెల్లి అనే కార్పొరేషన్లుగా విడగొట్టింది. వీటి పరిస్థితి కూడా అంతే చెయ్యడానికి పని లేదు, పైసా డబ్బులూ వుండవు. గతంలో ఎస్సీ కార్పొరేషన్‌కు రూ. 1500 కోట్ల వరకు నిధులు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎస్టీ, మైనారిటీ, క్రిస్టియన్ కార్పొరేషన్లది కూడా అదే పరిస్థితి. తెలుగుదేశం హయాంలో ఆయా కులాల కార్పొరేషన్ల ఛైర్మన్లకు గౌరవ వేతనంతోపాటు కారు, వసతి, అలవెన్సుల కింద ప్రతి నెలా రూ. 2లక్షలకు పైగా చెల్లించేవారు. వైసీపీ సర్కారు ఈ మొత్తాన్ని ఛైర్మన్‌కు రూ. 80వేలు, డైరెక్టర్లకు రూ. 30వేలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకొంటున్నది. జీవో నెం-217తో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షలమంది మత్స్యకారుల్ని రోడ్డున పడెయ్యడం సామాజిక న్యాయమా? స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34శాతం నుంచి 24శాతానికి తగ్గించడంతో బీసీలు 16,800లకు పైగా స్థానిక పదవుల్ని కోల్పోవాల్సి రావడం సామాజిక న్యాయమా? బడుగు, బలహీన వర్గాల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం సామాజిక న్యాయమా? ఇంత జరిగితే బీసీ మంత్రులుగా వున్నవారు ఎప్పుడైనా ముఖ్యమంత్రిని ప్రశ్నించారా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధికి ఉపయోగించాల్సిన కార్పొరేషన్ నిధుల్ని ముఖ్యమంత్రి తన సొంత అవసరాలకు వాడుకుంటుంటే నోరు విప్పారా? దళిత, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 18వేల ఎకరాలను వైసీపీ ప్రభుత్వం ఇళ్ల పట్టాల పేరుతో బలవంతంగా గుంజుకొన్నది నిజం కాదా? స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో దళితులు, బీసీలు, మైనారిటీలపై జగన్ ప్రభుత్వంలో జరిగినన్ని దాడులు, వేధింపులు, అణచివేత ఎక్కడైనా జరిగాయా? దళిత, బీసీ, మైనారిటీ యువత కోసం చంద్రబాబు అమలు చేసిన విదేశీ విద్య (రూ. 10లక్షల ఆర్థిక సాయం), విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలు ఏమయ్యాయో జగన్ ప్రభుత్వం మంత్రులకు తెలియదా? ఉచితంగా ఐఏఎస్, ఐపీఎస్, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ పొందే దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులను రోడ్డున పడవేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 16లక్షలమంది విద్యార్థులకు ఫీజు రీయింబర్సుమెంటు అందిస్తే, జగన్మోహన్ రెడ్డి ఆ సంఖ్యను 10లక్షలకు కుదించాడు. దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేయడమేనా మీరు చెబుతున్న సామాజిక సాధికారతనా? 'సామాజిక', 'సాధికారత' అన్న మాటలకు అర్థమే తెలియని జగన్ గ్యాంగ్ సామాజిక సాధికారత అంటూ రాజకీయ దగాకు పూనుకోవటం హాస్యాస్పదం. వైసీపీ నాయకులు ఏ యాత్ర చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. వారికి మిగిలిందల్లా ఇంటి యాత్రే.

# సుపరిపాలన కోసం ఓటింగులో పాల్గొనండి

పట్టణ ఓటర్ల ఉదాసీనతను తిప్పికొట్టే ప్రయత్నంలో, చెప్పుకోదగ్గ మార్పును రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేసుకోవాలి. మల్టీ నేషనల్ కంపెనీలు, కార్పొరేషన్లు తమ ఉద్యోగులలో ఓటరు భాగస్వామ్యాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. అవగాహన కార్యక్రమాలు, ఓటర్ చైతన్య యాత్రలు, ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర అలాగే మెరుగైన సమాజానికి దోహదపడే చర్యలు గురించి కార్పొరేటు ఉద్యోగులకు అవగాహన కల్పించాలి. చిరునామా వివరాలను నవీకరించడం వంటి సాధారణ సమస్యలను పరిష్కరించడానికి సహాయం అందించి, అలాగే పోలింగ్ స్టేషన్లో మెరుగైన వసతులు ఉండేట్లు చూడాలి. హైదరాబాదులో ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రేరేపించడంపై తక్షణ దృష్టి కేంద్రీకరించబడినప్పటికీ, ఇతర రాష్ట్రాల ఉద్యోగులు వారి ఓట్లను వారి ప్రస్తుత నివాస స్థలానికి బదిలీ చేయడానికి వీలు కల్పించడం దీర్ఘకాలిక లక్ష్యం. హైదరాబాద్, తరచుగా మినీ ఇండియాగా పిలువబడుతుంది, దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఉన్నారు. వారిలో చాలా మందికి వారి స్థానిక రాష్ట్రాలలో ఓటు హక్కు ఉంది, స్థానిక ఎన్నికల ప్రక్రియలలో వారి ప్రమేయాన్ని పరిమితం చేస్తుంది. ఓటు వేసే కొద్దిమంది ఎలక్టోరల్ రోల్స్‌లో తమ పేర్లు లేకపోవడాన్ని కొన్నిసార్లు కనుగొంటారు, మరికొందరు తమ ఓటు యొక్క ప్రాముఖ్యతను ప్రశ్నిస్తారు. ఈ సారి జరుగుతున్న తెలంగాణ ఎన్నికల్లో కొత్తగా మూడు శాతం ఓటర్లు 18 నుంచి 19 వయస్సు వారు. గుర్తించబడని విషయం ఏమిటంటే ఎక్కువగా 9.8 లక్షల మంది కొత్తగా ఓటు నమోదు చేసుకున్నవారు, టర్నౌట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ అని పిలువబడే భారత ఎన్నికల సంఘం ప్రారంభించిన ప్రతిష్టాత్మకమైన కొత్త వ్యూహం, ఇది సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్‌తో ప్రారంభమైన పోల్ వాచ్‌డాగ్ జోక్యాల శ్రేణిలో తాజాది, 2010లో ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం ఫలితంగా 2014 లోక్‌సభ ఎన్నికలలో భారతదేశం ఓటింగ్ రికార్డును సృష్టించింది. 2009లో, ఓటింగ్ శాతం 58%గా ఉంది, ఇది 2014లో 66.4%కి పెరిగింది, మరియు 2019లో 67.6%కి పెరిగింది. ఇప్పుడు, ఎలెక్షన్ కమిషన్ దానిని 70% దాటాలని భావిస్తోంది. భారత ఎన్నికల కమిషన్ టర్నౌట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ ద్వారా ఓటర్లకు చేయూత నిస్తుంది ఇది 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఓటర్ ఔట్రీచ్ కార్యక్రమం. నాలుగు కీలక రంగాలపై దృష్టి సారించడం ద్వారా ఓటరు ఓటింగ్ శాతాన్ని 70% దాటించడమే దీని లక్ష్యం. ఓటరు నమోదు: లక్షలాది మంది అంతర్గత వలసదారులను శక్తివంతం చేసే ఓటర్ల జాబితా రిమోట్ ఓటింగ్ యొక్క కఠినమైన సవరణ. ఓటరు అవగాహన: ఎలా నమోదు చేసుకోవాలి, ఎలా ధృవీకరించాలి, ఓటు వేయాలి, ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను ఎలా నివేదించాలి వంటి ఎన్నికల భాగస్వామ్యానికి సంబంధించిన అన్ని అంశాలను కవర్ చేసే సమగ్ర ఓటరు విద్యా ప్రచారం. ఆన్‌లైన్ నమోదు, పోలింగ్ స్టేషన్ స్థానం, ఓటరు హెల్ప్‌లైన్ మొదలైన వివిధ సేవలను, ఓటర్లకు సమాచారాన్ని అందించే వినియోగదారు-




స్నేహపూర్వక మరియు అందుబాటులో ఉండే ఐసిటి ప్లాట్‌ఫారమ్. సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం 2009లో ప్రారంభించబడింది, ఇది భారతదేశంలో ఓటరు అవగాహన వ్యాప్తి చేయడం, ఓటరు అక్షరాస్యత ప్రోత్సహించడం కోసం ఓటరు అవగాహన కోసం ఎన్నికల కేంద్రం యొక్క ప్రధాన కార్యక్రమం. స్వీప్ కార్యక్రమం రాష్ట్రంలోని సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక మరియు జనాభా ప్రొఫైల్‌తో పాటు మునుపటి రౌండ్‌ల ఎన్నికలలో ఎన్నికల భాగస్వామ్య చరిత్ర వాటి అభ్యాసం ప్రకారం రూపొందించబడిన బహుళ సాధారణ మరియు లక్ష్య జోక్యాలపై ఆధారపడి ఉంటుంది. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ 2019లో ప్రారంభించబడింది, దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లకు ఒకే పాయింట్ సర్వీస్ మరియు ఇన్ఫర్మేషన్ డెలివరీని అందించే మొబైల్ అప్లికేషన్. ఓటర్ల జాబితాలో తమ పేరును ధృవీకరించడానికి, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి, దిద్దుబాట్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి, ఓటరు ఐడి కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, ఎన్నికల సంబంధిత సమాచారాన్ని పొందడానికి, ఫిర్యాదులను నమోదు చేయడానికి నిజ-సమయ ఓటరు టర్న్ అవుట్ డేటాను పొందడానికి యాప్ ఓటర్లను అనుమతిస్తుంది. ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, ఎన్నికల ఫలితాలు మొత్తం జనాభా యొక్క అభీష్టాన్ని బాగా ప్రతిబింబిస్తాయి. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పాలించడానికి బలమైన ఆదేశం ఉంది మరియు ప్రభుత్వ చట్టబద్ధత మెరుగుపడుతుంది. ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, ఎన్నికైన వ్యక్తులు ఓటర్లకు మరింత జవాబుదారీగా ఉంటారు. జనాభాలో ఎక్కువ భాగం నిమగ్నమై చూస్తున్నారని తెలిసినప్పుడు రాజకీయ నాయకులు తమ నియోజకవర్గాల అవసరాలు ఆందోళనలకు ప్రతిస్పందించే అవకాశం ఉంది. ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, వివాదాస్పద లేదా వివాదాస్పద ఎన్నికల అవకాశాలను తగ్గించడం ద్వారా రాజకీయ స్థిరత్వం పెరుగుతుంది. ఎన్నికలు నిష్పక్షపాతంగా మరియు సమ్మిళితమైనవిగా పరిగణించబడినప్పుడు, అది నిరసనలు, అశాంతి లేదా ప్రభుత్వ చట్టబద్ధతకు సవాళ్ల సంభావ్యతను తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, విధానాలు జనాభా యొక్క విస్తృత ఏకాభిప్రాయాన్ని ప్రతిబింబించే అవకాశం ఉంది. ఎన్నుకోబడిన వ్యక్తులు విభిన్నమైన ఓటర్లకు విజ్ఞప్తి చేయాలని తెలిసినప్పుడు వివిధ ప్రయోజనాలను సమతుల్యం చేసే విధానాలను అనుసరించే అవకాశం ఉంది. ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, పౌర కర్తవ్య భావన పెంపొందుతుంది. ఎన్నికలలో పాల్గొనే వ్యక్తులు కమ్యూనిటీ సంస్థలు స్థానిక ప్రభుత్వ కార్యకలాపాలు వంటి పౌర జీవితంలోని ఇతర అంశాలలో ఎక్కువగా నిమగ్నమై ఉంటారు. ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, అభ్యర్థులు రాజకీయ పార్టీలు వాస్తవ చర్చలలో పాల్గొనడానికి మరియు స్పష్టమైన విధాన ప్రతిపాదనలను అందించడానికి ఎక్కువ ప్రోత్సాహాన్ని అందిస్తాయి. నాణ్యమైన సమాచారం మరియు బలమైన చర్చలకు ప్రాప్యత కలిగి ఉన్నప్పుడు ఓటర్లు సమాచార నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. భారతదేశం ఓటరు అవగాహన కార్యక్రమాలు సాపేక్షంగా ఆలస్యంగా స్వీకరించినందున, ఈ అవగాహన నిరంతర మరియు తీవ్ర ప్రయత్నాలు చాలా కీలకమైనవి. ఓటరు విద్యా ప్రచారాలు పౌరులకు ఓటు యొక్క ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియ పాలనపై వారి ఓట్ల ప్రభావం గురించి తెలియజేయడంపై దృష్టి పెట్టాలి. ఈ ప్రచారాలను టీవీ, రేడియో, సోషల్ మీడియా, కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లతో సహా వివిధ మాధ్యమాల ద్వారా నిర్వహించవచ్చు. ఎలక్టోరల్ రోల్స్ యొక్క క్రమబద్ధమైన మరియు కఠినమైన సవరణ, ముఖ్యంగా ఎన్నికల తేదీకి దగ్గరగా ఉండటం చాలా అవసరం. ఓటరు జాబితా నుండి చనిపోయిన, గైర్హాజరైన లేదా నకిలీ పేర్లను తొలగించడం మరియు అర్హులైన పౌరులను జోడించడం ద్వారా ఓటరు బేస్ ఖచ్చితంగా జనాభాను ప్రతిబింబిస్తుందని నిర్ధారిస్తుంది. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించడంలో సాంకేతికత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పోలింగ్ స్టేషన్‌ల భౌతిక సౌలభ్యానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం, వేచి ఉండే సమయాన్ని తగ్గించడం మరియు ఓటింగ్ ప్రక్రియను పౌరులకు మరింత సౌకర్యవంతంగా చేయడం ద్వారా ఓటింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచండి. సాంకేతికత వినియోగం కూడా ఓటింగ్ ప్రక్రియను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది. ఓటర్లను చైతన్యపరిచేందుకు రాజకీయ పార్టీలు బలవంతపు అజెండాలు, అభ్యర్థులను ప్రదర్శించాలి. ఇందులో చర్చలు, టౌన్ హాల్‌లు మరియు ముఖ్యమైన సమస్యలపై చర్చలు ఉండాలి. చట్టసభ సభ్యులను జవాబుదారీగా ఉంచడంలో అధిక ఓటర్ ఓటింగ్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పండి. వారి ఓట్లు ఎన్నికైన అధికారుల పనితీరును మరియు దేశం యొక్క మొత్తం పాలనను నేరుగా ప్రభావితం చేస్తాయని అర్థం చేసుకోవడానికి పౌరులను ప్రోత్సహించండి. యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా యువ ఓటర్లను ప్రోత్సహించండి. విద్యార్థులకు వారి ఓటింగ్ హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన కల్పించడానికి కళాశాలలను నిమగ్నం చేయాలి. కమ్యూనిటీ నాయకులు సంస్థలు వారి కమ్యూనిటీల్లో ఓటర్లను సమీకరించడంలో పాత్ర పోషించేలా ప్రోత్సహించండి. ఓటింగ్ శాతాన్ని పెంచడంలో అట్టడుగు స్థాయి ప్రయత్నాలు ప్రత్యేకించి ప్రభావవంతంగా ఉంటాయి. ప్రపంచంలోని సగం దేశాలు - భారతదేశంతో సహా - 60%-79% ఓటింగ్ బ్యాండ్ పరిధిలోకి వస్తాయి. భారతదేశం ఒక ప్రముఖ ఆర్థిక, దౌత్య శక్తిగా తనను తాను స్థాపించుకోవడంలో వేగవంతమైన పురోగతిని సాధించిన తరుణంలో, ప్రజాస్వామ్య ఎన్నికలలో 80% పోలింగ్‌ను చూసే దేశాల శ్రేష్టమైన క్లబ్‌లోకి రావాలని కోరుకోవాలి.

**డా. యం. సురేష్ బాబు.**

# సంఘీభావం పోటెత్తాలి

'తక్షణమే కాల్పుల విరమణ', 'స్వతంత్ర పాలస్తీనా', 'స్వేచ్ఛా గాజా' వంటి నినాదాలు అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి పశ్చిమ దేశాలతో సహా ప్రపంచ వ్యాపితంగా హోరెత్తుతున్నాయి. వారాంతంలో వేలాది మందితో పాలస్తీనా సంఘీభావ ర్యాలీలు జరుగుతున్నాయి. భారత్‌లో మితవాద మోడీ ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదిరించి ఈ సంఘీభావ ర్యాలీలు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయి. అమెరికా, ఇండియా రక్షణ, విదేశాంగ మంత్రుల (2ం2 ) సమావేశం కోసం భారత్ వచ్చిన అమెరికా మంత్రులకు నిరసన సెగ గట్టిగా తగిలేలా ఈ మూడు రోజులు దేశ వ్యాపిత నిరసనలకు వామపక్షాలు పిలుపునివ్వడం ముదావహం. గత నెలరోజులుగా యుద్ధ ట్యాంక్‌లు, ఫిరంగులు, యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలను వెంటనిడుకుని ఇజ్రాయిల్ సేనలు సాగిస్తున్న కార్పెట్ బాంబింగ్‌లో 4,000 మందికి పైగా పిల్లలు, 2,500 మంది దాకా మహిళలు, 500 మంది వృద్ధులతో సహా 10,000 మంది పాలస్తీనీయులు మరణించారు. అంటే మొత్తం మరణాల్లో 70 శాతం దాకా అమాయక పౌరులేనన్నది స్పష్టం. మరో 30,000 మంది గాయపడ్డారు. తాగునీరు, ఆహారం, మందులు, విద్యుత్‌ను బంద్ చేసిన ఇజ్రాయిల్ అమానుషత్వానికి ఆకలితో మరింత మంది బలికానున్నారు. 3,50,000 మంది సాయుధ రిజర్వు దళాలతో గాజాలోని పౌర ఆవాస ప్రాంతాలను, స్కూళ్లు, ఆసుపత్రులు, మసీదులను ఇజ్రాయిల్ ధ్వంసం చేస్తోంది. గాజాను సర్వనాశనం చేసేందుకు అణు బాంబు ప్రయోగించే విషయం కూడా పరిశీలిస్తున్నామని యూదు దురహంకార మంత్రి అమిచారు ఎలియా%ఎ% చేసిన బెదిరింపులు నెతన్యాహు ప్రభుత్వ ఫాసిస్టు పోకడలు మానవాళికే విపత్తుగా పరిణమించనున్నాయి. ఈ పాపంలో అమెరికాకు వాటా ఉంది. ఇజ్రాయిల్‌కు వందలకోట్ల డాలర్ల మారణాయుధాలు సమకూరుస్తూ, రెండు దేశాల ఏర్పాటు పరిష్కారాన్ని తుంగలో తొక్కుతున్నది. గాజా నుంచి పాలస్తీనీయులను ఈజిప్టుకో, ఇతర ఎడారి ప్రాంతాలకో పూర్తిగా తరిమేసి దానిని పూర్తిగా ఆక్రమించేలా ఇజ్రాయిల్‌ను ఎగదోస్తున్నది. అమెరికా విదేశాంగ మంత్రి పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్‌తో తాజాగా జరిపిన భేటీలో గాజా నుంచి హమాస్‌ను పూర్తిగా తరిమేసిన తరువాత అక్కడ పాలస్తీనా అథారిటీ పాత్ర గురించి చర్చించినట్లు వార్తలొచ్చాయి. నేడు గాజా, రేపు వెస్ట్‌బ్యాంక్. ఇదీ అమెరికా, ఇజ్రాయిల్ దుష్ట పన్నాగం. ప్రపంచ ప్రజానీకం అంతా వ్యతిరేకిస్తున్నా ఈ ఆధిపత్య శక్తులు పాలస్తీనాకు వ్యతిరేకంగా తమ కుట్రలు నిరంతరం సాగిస్తూనే ఉన్నాయి. దాడి జరిగిన వెంటనే ఆగమేఘాల మీద అక్కడికి వెళ్లిన అమెరికా అధ్యక్షుడు బైడెన్, బ్రిటన్ ప్రధాని సునాక్, జర్మనీ ఛాన్సలర్ షల్జ్ తదితరులు ఇజ్రాయిల్‌కు వత్తాసు పలికారు. కాల్పుల విరమణ పిలుపును తిరస్కరిస్తున్న వారి సరసన మోడీ కూడా చేరడం దారుణం. కాల్పుల విరమణ పాటించాలని, పౌరులందరికీ రక్షణ కల్పించాలని, తక్షణమే మానవతా సాయం చేయాలని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. ఇప్పుడీ 2ం2 సమావేశం పేరుతో అమెరికా అనుకూల, ఇజ్రాయిల్‌ను సమర్ధించే విధానాన్ని పచ్చిగా ముందుకు తీసుకెళ్లేందుకు మోడీ ప్రభుత్వం యత్నిస్తున్నది. అమెరికాతో సహవాసం చేసిన ఏ దేశమూ బాగుపడలేదు. తనకు సాంకేతికపరంగా ఎక్కడ పోటీ వస్తుందోనని మిత్రదేశమైన జపాన్‌ను అది తొక్కిపడేసింది. అటువంటి అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారత్ మారడం భారత దేశ ప్రయోజనాలకే విఘాతం. మోడీ ఏలుబడిలో 2018 నుంచి అమెరికా, ఇండియా విదేశాంగ, రక్షణ మంత్రుల మధ్య (2ం2) సమావేశాలు ఏటా జరుగుతున్నాయి. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశం సందర్భంగా గాజాలో పశ్చిమ దేశాల అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు వ్యతిరేకంగా పెద్దయెత్తున ఉద్యమించాలి. స్వతంత్ర పాలస్తీనా ఏర్పడకుండా ఇజ్రాయిల్ భద్రత, శాంతి ఉండదనే విషయాన్ని మరోసారి చాటి చెప్పాలి. అంతర్జాతీయ సంఘీభావ ఉద్యమాన్ని బలోపేతం చేయడం ద్వారా పశ్చిమాసియాలో యూదు దురహంకార ఇజ్రాయిల్‌కు, దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాల కుట్రలను తిప్పికొట్టాలి.

## జోరు వర్షంలోనూ హోరెత్తిన "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" ర్యాలీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి.): ప్రజల కోసం,కార్యకర్తల కోసం ప్రాణమిచ్చే నాయకుడి పట్ల అభిమానం ఏ స్థాయిలో ఉంటుందో నరసరావుపేట 20వ వార్డు టీడీపీ శ్రేణులు నిరూపించారు."బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహణలో భాగంగా నరసరావుపేట 20వ వార్డుకు వచ్చిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబుకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.జోరు వర్షంలోనూ కార్ల ర్యాలీతో హోరెత్తించారు.అరవింద బాబుతోనే నియోజకవర్గ అభివృద్ధి,చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని శ్రేణులు పిలుపునిచ్చారు.నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదు,సంక్షేమం లేదు,ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని డా.చదలవాడ అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపడంతో పాటు ప్రజల్ని సొంత కాళ్ల పై నిలబెట్టే సత్తా చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందన్నారు.ఈ మేరకు "బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కరపత్రాలు పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.మహాశక్తి పథకాలతో మహిళా శక్తిని,యువగళం నిరుద్యోగ భృతితో యువతకు భరోసాను,అన్నదాత సుఖీభవతో రైతన్నలకు,రక్షణ చట్టంతో బీసీలకు భరోసా చంద్రబాబుతోనే సాకారమవుతుందన్నారు.చంద్రబాబును గెలిపించుకుందాం..రాష్ట్రాన్ని సుభిక్షంగా మార్చుకుందామని డా.చదలవాడ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము,డాక్టర్ కడియాల లలిత్,బొప్పూడి వెంకాయమ్మ,గాదెల రాఘవరావు,బండారు రాధమ్మ,గుత్త అంకమ్మ చౌదరి,నారిశెట్టి శర్మ,వేముల శివ,గాదెల ప్రసాద్,చాలాసాని పూర్ణయ్య,వేమవరపు సత్యం,గాదెల బాలా శ్రీనివాసరావు,నజీర్ షైక్,రావేళ్ల పెద్ద నాగేశ్వరావు,గాదెల హనుమంతరావు,కుంచల అంకమ్మ,బొప్పూడి శ్రీనివాసరావు,బండారు అఖిల్,విరగంధం వెంకటేష్ మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హిందీ, తెలుగు భాషలు రెండు కళ్ళు : డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : జాతీయభాష హిందీ, మాతృభాష తెలుగు ప్రాశస్త్యాన్ని నలుదిశలా చాటిచెప్పేందుకు తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని పార్లమెంట్ మాజీ సభ్యులు, సాహితీవేత్త డాక్టర్. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు.గురువారం విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ హిందీ భవన్ లో జర్నలిస్ట్ సంఘ నాయకులు, సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతి రావు యార్లగడ్డ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ హిందీ, తెలుగు భాషలు తనకు రెండు కళ్ళు లాంటివని, వాటి గొప్పతనాన్ని తెలియజెప్పే సాహితీ ప్రక్రియను కొనసాగిస్తానన్నారు. యార్లగడ్డ ఈ నెల 24న జరగనున్న తన 70 వసంతాల ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆహ్వానపత్రికను చలపతిరావుకు, జర్నలిస్ట్ డి. హరనాథ్ కు అందజేశారు.అనంతరం ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ను సత్కరించారు.

## జగన్ మళ్లీ రావాలి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే భీమిలి శాసన సభ్యులు అవంతి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 9 :సంక్షేమం అభివృద్ధి ఒకే చోట ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు గురువారం ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ముఖ్య అతిథులుగా నియోజవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు విచ్చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయలేని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం చేస్తుందని లబ్ధిదారులకు నేరుగా సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తుందని మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆడప లవరాజు , నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం,జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, ఇ ల్లాపు వెంకట జగన్, రౌతు శ్రీను, సర్పంచ్ బావిశెట్టి భారతమ్మ, మరుపల్లి చిన్నయ్య పాత్రుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీరు: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, నవంబర్ 9 ((ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని తాగునీటి కెపాసిటీని మరింతగా పెంచే ఏర్పాట్లు చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, అన్నారు. వేంద్ర కాలువగట్టు రోడ్డులోని హెడ్ వాటర్ వర్క్స్ నందు కోటి 70 లక్షల లీటర్ల మంచినీటిని ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగిన వాటర్ ఫిల్టర్ ప్లాంటు పనులు జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణానికి రోజుకు కోటి లీటర్ల నీటిని అందిస్తున్నామని అయితే ఈ నెలాఖరు నుండి అదనంగా మరో కోటి 70 లక్షల లీటర్ల నీటిని అందించే విధంగా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మొత్తం రెండు కోట్ల 70 లక్షల లీటర్ల మంచినీటిని పట్టణ ప్రజలకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. అమృత పథకంలో భాగంగా పట్టణంలోని 39వ వార్డు, ఆరవ వార్డులలో, బీసీ కాలనీలో రిజర్వాయర్లను నిర్మించడం జరిగిందన్నారు. పట్టణ శివారు ప్రాంతాలకు కూడా తాగునీరు ఇచ్చేందుకు పైపులైన్లు వేయడం జరిగిందని అమృత పథకంలో రెండో విడత రూ.48 కోట్లు నిధులు మంజూరయ్యాయని ఈ నిధులతో 2052 నాటి జనాభా ప్రాతిపదికన తాగునీరు అందించేందుకు వీలుగా అదనంగా ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించడం, పైప్ లైన్ వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పట్టణంలో శివారు ప్రాంతాలకు కూడా తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# టిడ్కో లబ్ధిదారులను మోసం చేసిన జగన్



నూజివీడు, నవంబర్ 09, ప్రజాపాలన ప్రతినిధి: టిడ్కో లబ్ధిదారుల బ్యాంక్ రుణాల నిధులు ప్రభుత్వ ఖాతాకు, అప్పులేమో లబ్ధిదారులకు ఇదేం న్యాయం చెప్పండి జగనన్నా అంటూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు ఎం.ఆర్.అప్పారావు కాలనీలో సాధారణ సమావేశంలో పాల్గొన్న ముద్దరబోయిన దృష్టికి కాలనీలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంఏవై ఎన్టీఆర్ కాలనీలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నివేషణ గృహాలు లేని వారికి టిడ్కో ద్వారా సొంత ఇంటి కలలు నెరవేర్చేందుకు దాదాపు 2080 నివేషణ గృహాలను 80 శాతం నిర్మాణం పూర్తి చేసిందన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం సదరు భవన నిర్మాణాలను నిలిపివేసి లబ్ధిదారులకు తిరిగి నివేషణ గృహాలు ఇస్తామంటూ టిడ్కో లబ్ధిదారులతో బ్యాంకుల ద్వారా సుమారు మూడున్నర లక్షల రూపాయలు రుణాలను వసూలు చేసి ప్రభుత్వ ఖాతాకు జమ చేసుకున్నారని, రుణాల మంజూరు సమయంలో రెండు సంవత్సరాలు మారిటోరియం విధిస్తున్నట్లు చెప్పారని ఆ గడువు పూర్తి అవ్వడంతో నేడు రుణాల వసులకు బ్యాంకర్లు లబ్ధిదారులకు తాఖీదులు ఇస్తున్నారన్నారు. డ్వాక్రా రుణాల మంజూరు సమయంలో సంబంధిత నిధులను టిడ్కో రుణాల ఖాతాకు బదిలాయించడంతో లబ్ధిదారులు బాధపడాల్సి వస్తుందన్నారు. సొంతింటి కలను ఆశగా చూపి లబ్ధిదారుల రుణాలను ప్రభుత్వ ఖాతాకు జమ చేసుకొని ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి హోదాలో నీకు తగునా జగన్ అంటూ ముద్దరబోయిన ప్రశ్నించారు. ఆర్థిక నేరగాడివైన నీవు రాష్ట్ర ప్రజలను అప్పుడు మోసగించావు ముఖ్యమంత్రి హోదాలో ఇప్పుడు ప్రజలను మోసగిస్తావని తెలియక నీకు ఓటు వేసిన పాపానికి టిడ్కో లబ్ధిదారులను అప్పుల ఊబిలోకి నెట్టవు అన్నారు. టిడ్కో లబ్ధిదారులకు తమ అధినేత ఇంత ద్రోహం చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కనీసం ప్రశ్నించకుండా ఉండడం నూజివీడు ప్రజల సంక్షేమాన్ని కోరడమేనా దానికి సమాధానం చెప్పాలన్నారు. తక్షణం టిడ్కో లబ్ధిదారుల రుణాలను రద్దుచేసి టిడ్కో ఇళ్లను పూర్తి ఉచితంగా లబ్ధిదారులకు అందించాలన్నారు. అలా చేస్తేనే నాలుగున్నర సంవత్సరాలు టిడ్కో ఇళ్ళను పాడుబెట్టి లబ్ధిదారులకు మోసగించి రుణాలను ప్రభుత్వ ఖాతాకు జమ చేసుకున్న పాపానికి జగన్ కు ప్రాయశ్చిత్తం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూతక్కి వేణుగోపాల్ రావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తలపంటి రాజశేఖర్, సయ్యద్ నజిమా, గుంటుపల్లి మోహన్ రావు, కందుపల్లి చెన్నారావు, పాదం సత్యనారాయణ, దుర్గా దేవి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పేద ప్రజలకు అండగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. గురువారం 58 వ డివిజన్ 260 వ వార్డు సచివాలయ పరిధిలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కనకదుర్గా నగర్, ఆంధ్రప్రభ కాలనీలో విస్తృతంగా పర్యటించి 149 గడపలను సందర్శించారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన మంచితో పాటు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాసిన లేఖను వివరించారు. ప్రజలకు అందించిన సంక్షేమాన్ని బుక్ లెట్ల ద్వారా తెలియజేశారు. 2019 కి ముందు, తర్వాత అన్న విధంగా పరిపాలనలో సీఎం వైఎస్ జగన్ విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. గత నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్–డీబీటీ ద్వారా అక్షరాల రూ. 4 లక్షల 5 వేల కోట్ల మేలును పేద, మధ్యతరగతి వర్గాలకు చేకూర్చినట్లు చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో పేదరికం 11.77 శాతం నుంచి 6.06 శాతానికి తగ్గిందన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు.రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలందరూ గమనిస్తున్నారని.. 2024లోనూ ఈ పార్టీలకు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, ఉమ్మడి వెంకట్రావు, వసంత్, గోపాలరెడ్డి, శర్మ, వలి, వజీర్, తోపుల వరలక్ష్మి, యక్కల మారుతి, శోభన్, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



ప్రజా పాలన ప్రతినిధి బ్రహ్మంగారి మఠం: కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారిమఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కావాలో ప్రజలకు వివరించి ప్రజల సమస్యలు ఏవైనా ఉంటే ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా నాయకులు వాలంటీర్లు పనిచేయాలని ఆయన కోరారు, అనంతరం గడపగడపకు వెళ్లి జగనే ఎందుకు కావాలో సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు లబ్ధిదారులు ఎంత లబ్ధి పొందారు అనేది వివరిస్తూ ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని వాటిని పరిష్కరించడానికి మీ గడపకు వచ్చామని ఆయన అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లింగముని రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, మండల వైస్ ఎంపీపీ రాజనాయుడు, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మన్యం శంకర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, నాగిశెట్టిపల్లె సర్పంచ్ వాకమళ్ళ అనంతరెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





















# జనం కోసం జగన్ పోరాటం...

**అధికారం కోసం ప్రతిపక్షాల ఆరాటం...!**

**బహుజన పరి రక్షణ సమితి సారథి, సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం**

**దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన మాదిగాని గురునాథం ప్రజా ఉద్యమం**

**జగన్‌కు మద్దతుగా 1138రోజులకు చేరిన బహుజన పరిరక్షణ సమితి ప్రజాఉద్యమ రిలే నిరాహారదీక్షలు**

**బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, మాదిగాని నాయకత్వంలో రిలే నిరాహార దీక్షలు**

**ప్రభుత్వానికి మద్దతుగా, ప్రతి పక్షాలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమం**

**దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా 75 వేల గంటల ఉద్యమానికి శ్రీకారం.**

**రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని ప్రతిపక్షాలకు హెచ్చరిక**

**రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రజా ఉద్యమం**

**సంక్షేమ పాలనకు మరో రూపమే ముఖ్యమంత్రి జగన్**

**ముఖ్యమంత్రి జగన్ కు 175 కి 175 సీట్లు రావడం ఖాయం**



చీరాల, నవంబర్ 09, ప్రజాపాలన : ప్రజా సంక్షేమానికై, రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల శ్రేయస్సుకై, జనం కోసం..జగన్ పోరాటం చేస్తుంటే, అడ్డదారులలోనైనా,అధికారాన్ని దక్కించుకోవాలనే ఆరాటంతో, ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయని, బహుజన పరిరక్షణ సమితి సారథి, సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలసాధనే లక్ష్యంగా,చీరాల నుండి ఢిల్లీ స్థాయి కి ఎదిగి, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షునిగా, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికై, విశేష కృషి చేస్తున్న సీనియర్ నేత మాదిగాని గురునాథం నాయకత్వంలో, బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 1138వ రోజు కు చేరాయి. ఈ సందర్భంగా ప్రజా ఉద్యమనేత మాదిగాని గురునాథం మాట్లాడుతూ, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా, సంక్షేమ పాలనయే ధ్యేయంగా, రాష్ట్రాన్ని అత్యద్భుతంగా ముఖ్యమంత్రి జగన్ అభివృద్ధి చేస్తుంటే, అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల వైఖరి దారుణమంటూ, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని ప్రోత్సహించకపోయినా ఫరవాలేదు కానీ, అభివృద్ధిని అడ్డుకోవడం దారుణమని, ప్రతిపక్షాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. గత 75 ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో, అతి చిన్నవయసు లోనే, దేశంలోని మిగిలిన రాష్ట్రాలవారికి ఆదర్శంగా నిలిచేలా, సంక్షేమ పాలన అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రశంసిస్తూ, జగన్ కి మద్దతుగా నిలిచారు. మూడు రాజధానుల ఏర్పాటుతో, చేప డుతున్న పాలనా వికేంద్రీకరణకు మద్దతుగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం, తాళ్లాయ పాలెం సీడ్ యాక్సి స్ రోడ్డు జంక్షన్ లో, బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, ఉద్యమానికి శ్రీకారం చుట్టడంలో కీలక పాత్ర పోషించారు. 54 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు సాధించడంతో పాటు,స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమం ఏర్పాటుకు ఉద్యమం ఊతమిచ్చింది. పాలనా వికేంద్రీకరణ నిమిత్తం, మూడు రాజధానుల ఏర్పాటు సానుకూలదశలో ఉన్న సంగతి ప్రజలందరికీ తెలిసిందే. దేశ చరిత్రలో కనీ వినీ ఎరుగనిరీతిలో, రిలే నిరాహార దీక్షలు 1138 రోజుకు చేరాయి. ఈ క్రమంలో ప్రతిపక్షాలని ఏకి పారేస్తూ, ప్రతిపక్ష నేతల అవినీతి, అక్రమాలు, అరాచకాలను ఎండగడుతూ, ముఖ్యమంత్రి జగన్ హయాంలో, వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు అంకితభావంతో, మాదిగాని గురునాథం కృషి చేస్తున్నారు. అంబేద్కర్ భావ జాలంతో, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, స్వర్గీయ మాదిగాని వెంకటేశ్వర్లు కుమారునిగా, రాజ్యాంగ పరిరక్షణకై, రాష్ట్ర అభివృద్ధికై, ప్రజాప్రయోజనాల దృష్ట్యా, సీనియర్ నేత మాదిగాని గురునాథం, బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు, దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

మాదిగాని గురునాథం చేపట్టిన ప్రజా ఉద్యమం 1138వ రోజుకు చేరి,చరిత్రలో సువర్ణఅక్షరాలతో లిఖించేలా ఇంకా కొనసాగుతూనే ఉండటం విశేషం. చీరాల నుండి తాళ్లాయ పాలెం వెళ్లి, ప్రజాసంక్షేమానికై సీనియర్ నేత మాదిగానిగురునాథం బహుజనపరిరక్షణసమితి ఆధ్వర్యంలో ప్రజాఉద్యమం చేపట్టడం గమనార్హం.

**2024 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ కు 175 కి 175 సీట్లు ఖాయం**

సంక్షేమ పాలనకు మరో రూపంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా, గతంలో ఏ ముఖ్యమంత్రి అందించని రీతిలో, అత్యద్భుతంగా పరిపాలన చేస్తున్న,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, 2024 ఎన్నికలలో,175కు 175 సీట్లు రావడం ఖాయమని, అది కూడా అత్యధిక మెజార్టీతో గెలు స్తారన్న ఆశాభావాన్ని మాదిగాని గురునాథం వ్యక్తం చేశారు.

## పలు కార్యక్రమలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావి




గుడివాడ : గురవారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు పలువురు టిడిపి నాయకులను పర్మామసించారు. మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా అయనను స్థానిక నాయకులతో కలిసి రావి పరామర్శించారు. గుడ్లవల్లేరు గ్రామ టిడిపి నాయకలు వల్లభనేని వరప్రసాద్(బుడ్డిబాబు) సతీమణి వల్లభనేని విజయలక్ష్మి మృతి చెందడంతో రావి టిడిపి నాయకలుతో కలసి కుటుంబాన్ని పరామర్శించి భౌతిక ఖాయానికి నివాళులర్పించారు.

## గొకరకొండ చిరువ్యాపారులకు ఇన్స్‌రెన్స్ అందజేయండం అభినందనీయం: వైసిపి జిల్లా నాయకులు మండలి



గుడివాడ : గొకరకొండ బలరామ్ తన తండ్రి జ్ఞాపకార్ధం ఫ్రూడ్స్ అమ్మకాలు నిర్వహించే వారికి చిన్నకారు డ్రైవర్లకు ఇన్స్‌రెన్స్‌ను కట్టాడం అభినందనీయమాని వైసిపి జిల్లా నాయకులు మండలి హనుమంతరావు అన్నారు. గురవారం స్థానిక ముగ్గు బజార్‌లోని గొకరకొండ బలరామ్ కార్యాలయంలో ఈ మేరకు మండలి హనుమంతరావు ఇన్స్‌రెన్స్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బలరామ్ తండ్రి గోకరకొండ వెంకటేశ్వరరావు జ్ఞాపకార్ధం సుమారు 500 మంది ఫ్రూట్ మార్కెట్ కార్మికులకు, చిన్నకారుల స్టాండ్ యూనియన్ డ్రైవర్లకు ఇన్సూరెన్స్ పత్రాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం: వైసిపి నేతలు



చీరాల, నవంబర్ 09, ప్రజాపాలన : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్ హయాంలోని వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్య మని, వైసిపి నేతలు అన్నారు.చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి కరణం వెంకటేశ్‌బాబు ల సూచనలను అనుసరించి, చీరాల మండలంఈపూరుపాలెం సచివాలయం1 పరిధిలో, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలంటే, అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు సచివాలయ పరిధిలో, ప్రజ లకు అందిన సంక్షేమపథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన అనంతరం, సచివాలయం పరిధిలోని మార్కెట్ సెంటర్ నందు, వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఒక ఈపూరుపాలెం సచివాలయం 1 పరిధిలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమపథకాల ద్వారా, మొత్తంగా 29కోట్ల29లక్షల49వేల 776రూపాయలు(రు. 29, 29,49,776/ –) లబ్ధిదారులకు నేరుగా అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, అర్బన్‌ఫైనాన్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ బోయిన కేశవులు, జేసీఎస్ మండల కన్వీనర్ బుర్ల సాంబశివరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్రా శ్రీనివాసరావు, జడ్పిటిసి ఆకురాతి పద్మి నీ దేవి, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, పిట్టు పోలయ్య, నల్లబోతుల రాజకుమార్, బుర్ల మురళి, గుర్రం బుజ్జి బాబు, ముట్టే శేషులు, షేక్ మస్తాన్, మచ్చా సువార్త, అండగుండ నారాయణ, పర్వతనేని శ్రీనివాసరావు,చప్పిడి రామచంద్రరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, కోటి రవి, గుజారి సుబ్బారావు, గండి చెన్నయ్య, షేక్ కాలేషా, బూదాటి సాంబశివరావు,కొమ్మనబోయిన గవాస్కర్, రామ నాథం కేశవ, చొప్పరపు లోకనాథం, దేవరకొండ లీలా, నాయకులు, అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లంకమల అభయారణ్యంలోని కూంబింగ్



సిద్ధవటం ప్రజాపాలన ప్రతినిధి: సిద్దవటం రేంజ్ పరిధిలోని సిద్ధవటం టౌన్ బీటు చిలకల బండ రాస్తా ప్రదేశంలో ఆటోతో సహా 12 ఎర్రచందనం దుంగలు పట్టికుని ఇద్దరు తమిళులు అరెస్ట్ చేసినట్లు సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశంలో ఎర్రచందనం కేసుకు సంబందించిన వివరాలను రేంజర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం రాబడిన రహస్య సమచారం మేరకు తనతో పాటుగా సిద్దవటం ఎస్సై లక్ష్మి నారాయణ, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, సిద్దవటం టౌన్ బీటు అధికారి జి.రాజ శేఖర్ రెడ్డి, గొల్లపల్లి బీటు అధికారి బి. పెంచల రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్ర శేఖర్, కానిస్టేబుళ్లు రాంకుమార్, నాగరాజు, అసిస్టెంట్ బీటు అధికారులు నారాయణ రెడ్డి, హైమవతి లతో కలిసి లంకమల అభయారణ్యంలోని కూంబింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. సిద్దవటం రేంజ్ పరిధిలోని సిద్దవటం టౌన్ బీటు ఆశ్రమం ఏరియా నుంచి పంచలింగాల రస్తా మీదుగా బోరింగ్ ఏరియాలలో దారులు రాస్తాలు తనిఖీ చేసుకుంటూ వెళుతుండగా చిలకల బండ రాస్తా ప్రదేశంలోకి రాగానే అక్కడ అడవికి ఏదో గుర్తు తెలియని వాహనం వెళ్లిన గుర్తులు కనపడ్డాయన్నారు. వెంటనే అప్రమత్తమై తాము ఆ గుర్తుల వెంబడి వెళ్లడం జరిగిందన్నారు. ఒక అటో మరియు కొంతమంది గర్తు తెలియని వ్యక్తులు ఎర్ర చందనం దుంగలను మోసుకుని వస్తూ కంటపడ్డారన్నారు. వెంటనే తాము వారిని పట్టు కోవడానికి ప్రయత్నం చేయగా తమిళనాడు రాష్ట్రానికి చెందినఅరివలగన్ చిన్నతంబీకడపకి చెందిన షేక్ గౌస్ లను పట్టుకోగా మిగిలిన వారు పారిపోయారన్నారు. అటోతో సహా ముద్దాయిలు పరిగెత్తే క్రమంలో వారు పడవేసిన 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పట్టుబడిన ఇద్దరు నిందితులను విచారిస్తున్నట్లు రేంజర్ తెలిపారు.

## మంచి మనసున్న డాక్టర్ రవి తేజ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి: మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్



వేటపాలెం, నవంబర్ 09, ప్రజాపాలన : సామాజిక సేవా తత్పరత కలిగిన, మంచి మనసున్న డాక్టర్ రవితేజ, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, చీరాల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయ కర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. చీరాల నియోజకవర్గం, వేటపాలెం మండలం, కొత్తపేట పంచాయతీ పరిధిలోని, ప్రసాద్ నగరంలో, రవి తేజ్ డెంటల్ కేర్ అధినేత డాక్టర్ బోరుగడ్డ రవి తేజ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో, చీరాల మాజీ శాసనసభ్యులు, వైసిపి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణ మోహన్ పాల్గొన్నారు. డాక్టర్ రవితేజకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అన్నివర్గాల ప్రజలకు, మెరుగైన దంత వైద్యసేవలుఅందిస్తూ, మంచి పేరు తెచ్చుకున్నారని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆమంచి తో పాటు కౌన్సిలర్లు సత్యానందం, విజయభాస్కరరెడ్డి, అయూబ్, ఏఎంసి డైరెక్టర్ బుజ్జిబాబు, క్రిస్టల్ హేచరీస్ మేనేజింగ్ డైరెక్టర్ కంకట శివప్ర సాద్, క్రిస్టల్ హెూండా షోరూమ్ ఎండి కంకట వెంకట్, పైడి రాజేష్, ప్రముఖ యువన్యాయవాది పి.వి.తులసిరామ్, కోటి దాసు, దార్ల శాస్త్రి, యూత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఇంచార్జి వెంకటేష్ ఆరోగ్యం కోసం మాజీ జెడ్పిటిసి బిట్రా శ్రీను ప్రత్యేక పూజలు



చీరాల, నవంబర్ 09, ప్రజాపాలన : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబుకు జరుగుతున్న శస్త్ర చికిత్స విజయవంతమై, త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో, ప్రజా సేవలో నిమగ్నం కావాలని కోరుకుంటూ, వైఎస్సార్ సిపి సీనియర్ నేత, మాజీ జెడ్పిటిసి బిట్రా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, చీరాల మండలం ఈపూరుపాలెం పంచాయతీ పరిధిలోని, అభయాంజనేయ స్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముట్టే శేషులు, షేక్ మస్తాన్, దేవరకొండ లీల, రామనాథం కేశవ, నాగమల్లి అర వింద, చొప్పవరపు లోకనాథం, ఆకురాతి సుధాకర్, అభయాంజనేయస్వామి వారి గుడి కమిటీ సభ్యులు ఆకురాతి ఆదినారాయణ, పూనుమల్లి సత్యనారాయణ, మారెళ్ళ హరికృష్ణ, వింజమూరి శ్రీనివాసరావు, నీలం శ్రీనివాసరావు, గుంటి రామకృష్ణ, గుత్తి కొండ సునీల్, చింతగింజల వెంకటశివ, సమాన వెంకట్ రామ్, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవతల విగ్రహాల పునః ప్రతిష్టలో పాల్గొన్న వెనిగండ్ల రాము



గుడివాడ : నందివాడ మండలం వెంకట రాఘవపురంలో గంగానమ్మ, పోతురాజు విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టిడిపి నాయకుల వెనిగండ్ల రాము గురువారం పాల్గొన్నారు. పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వెనిగండ్ల రాము అమ్మవార్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివలక్ష్మణ, పల్లి శీను, రొంగల రంగారావు, కొల్లి వెంకటేశ్వరరావు, రెడ్డి సాంబశివరావు, వద్రి రంగారావు, పెంట రంగారావు, కొల్లి వెంకటేశ్వరావు, అల్లి వెంకటేశ్వరరావు, గొర్రెల శ్రీనివాసరావు, కొల్లి సాంబశివరావు, పురిపురెడ్డి సత్యనారాయణ, పెంట రవీందర్రావు పెంట నాగేశ్వరరావు గొర్ల జనార్దన్‌రావు, నెక్కటి జగన్, అక్కినేని వెంకటరత్నం, మెరుగుమాల శివలక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టేనీస్‌లో డా॥ కె.కెఆర్ గౌతమ్ విద్యార్ధి ప్రతిభ




గుడివాడ : ఈ నెల 5వ తేది నుండి 7వ తేది వరకు గుంటూరు లో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ పెడరేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ డిస్టిక్ టేబుల్ టేనీస్ టోర్నమెంట్‌లో డా॥ కె.కె ఆర్ గౌతమ్ విద్యార్థి కె. వోక్షజ బాలికల విభాగంలో తృతీయ స్థానాన్ని సాధించినట్లు ప్రిన్సపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఈ మేరకు ప్రతిభ కనబర్చిన మోక్షజను, కోచ్ ఎన్.కె.గౌన్‌భాషాలను, పాఠశాల సిబ్బంది, పలువురు అభినందించారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి ప ట్ట ణంలో 16వ వార్డు రామాలయం వీధి, దేవరశెట్టి వారి వీధి, సత్రం సెంటర్లలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో స్థానిక తెదేపా నేతలతో కలిసి టిడిపి జాతీయ కో శాధికారి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సం దర్భంగా తాతయ్య మాట్లాడుతూప్రజాస్వామ్య పరిర క్షణ, మనుగడ కోసం రానున్న ఎన్నికల్లో సైకో దిగిపో వాలిచంద్రన్నకు మద్దతుగా ఓట్లు వేసి ముఖ్యమంత్రి గా గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్య మని అన్నారుఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## సెంచరీకి చేరిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమం



జగ్గయ్యపేట నవంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధిమహా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, నియోజకవర్గ శాసన సభ సభ్యులు సామినేని ఉదయభాను నేతృత్వంలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమం గు రువారంతో 100వ రోజుకు చేరుకుంది.పట్టణంతో పా టుగా నియోజకవర్గ వ్యాప్తంగా రాజన్న ఉచిత భో జనకై సుమారు 1400 మందికి పైగా భోజనం చేయ డం జరిగింది. గండ్రాయి గ్రామానికి చెందిన మరియ మ్మ మాట్లాడుతూ తాను కూలి పని నిమిత్తం జగ్గ య్యపేట పట్టణానికి నిత్యం వస్తూఉంటానని, రాజన్న ఉచిత భోజనం కార్యక్రమంలో మంచి రుచికరమైన భోజనాలు పెడుతున్నారని తోటి పని వారి ద్వారా తె లుసుకోవడంతో వచ్చాను. మన ఇంట్లో ఏ విధంగా తయారు చేసుకుంటామో అలాగేరుచికరంగా ఉ న్నా యన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమం ఏర్పాటు చే సిన ఉదయభానుకి ధన్యవాదాలు తెలిపారు పట్ట ణానికి చెందిన రమేష్ మాట్లాడుతూ బయట హొటల్స్ లో వంద రూపాయలు ఖర్చు అవుతుండ గా,ఇక్క డ రాజన్న ఉచిత భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విషయం.ప్రతిరోజు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తూ ఉంటాను, అంతేకాకుండా వారంలో మూడు రోజులు మాంసాహారం ఏర్పాటు చేయడం అభినందనీయం. ఎంతోమందికి ఉ పయోగకరంగా ఉన్న ఇలాంటి కార్య క్రమాలు చేపట్టిన సామినేని ఉ దయభానుకి ధన్యవా దాలు తెలిపారు.

## రొంపిచర్ల మండల ఎం.పి.పి గడ్డం బాలనాగమ్మ ఏవెంకట్రావును పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 9 (ప్రజా పాలన ప్రతినిధి.): రొంపిచర్ల మండల ఎం.పి.పి గడ్డం బాలనాగమ్మ భర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రావు అనారోగ్యముతో బాధపడుతున్నారు. ఈ రోజు నరసరావుపేట పట్టణంలోని మహాత్మా గాంధీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వెంకట్రావు ని పరామర్శించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసరావుపేట ఎంపీపీ , జడ్పిటిసి గ, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ఆనందపురం మండలంలో మహిళా మార్ట్ ను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ




భీమిలి ప్రజా పాలన ప్రతినిధి నవంబర్ 9 :విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైయస్సార్ చేయూత మహిళ మార్ట్ను స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజేష్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఇంతియాజ్ గురువారం ఉదయం సందర్శించారు ఈ సందర్భంగా వారు మార్ట్లో ఉన్న వస్తువులు పై ధరల్లో తనిఖీ చేసి నేరుగా కొనుగోలుదారులతో మాట్లాడి ప్రతి ఒక్కరూ కూడా పార్టీలో వస్తువులను కొనుగోలు చేసుకుని ఈ మార్ట్లో నాణ్యమైన మార్కెట్ రేటుకే ఇక్కడ వస్తువులు వికసిస్తున్నామని మహిళా సాధికార చేయూత మార్టిలో అందరూ సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాలు కంపెనీలతో ఏర్పాటు చేసిన అందరూ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు అనంతరం ప్రాంగణంలో రెండు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వీఆర్ ఎండ్ ఆర్ డి బి రాజేష్, సెర్ప్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఏ ఎం ఇంతియాజ్, శ్రీనిధి ఎండి నాంచారయ్య, పి డి డిఆర్డిఏ శోభారాణి ఎంపీడీవో అడపాలవరాజు భీమిలి ఏరియా కోఆర్డినేటర్ కే, నాగభూషణం మహిళా మార్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ల ద్వారానే మిర్చి కొనుగోలు: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు





నందిగామ నవంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధిపట్ట ణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చి కొనుగో లుపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు మరియు ట్రేడర్స్ తో శాసనస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గు రువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటివరకు కోల్డ్ స్టోరేజ్ ల వద్ద మిర్చి కొనుగోలు జరిగేదని, రైతులు తమ పంటను ఓల్డ్ స్టోరేజ్ వద్ద నిల్వ చేసుకుంటూ అ ట్రేడర్స్ కు అమ్ముకునే వారిని చెప్పారు. కొంతమంది మధ్యవర్తులు, దళారుల కారణంగా రైతులు నష్టపో వాల్సి వచ్చేదని ఇటువంటి ఇబ్బందులు లేకుండా వ్య వసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలోనే మిర్చి కొను గోలు జరిగేలా చర్యలు చేపట్టే విధంగా నిర్ణయం తీసు కున్నామని తెలిపారు. తద్వారా వ్యవసాయ మార్కె ట్ యార్డుకు చెస్ రూపంలో ఆదాయం రావడంతో పా టు.లైసెన్సు కలిగిన వ్యాపారులు మాత్రమే మిర్చి కొ నుగోలు చేసేలా చర్యలు చేపట్టడం వలన రైతుల పం ట సొమ్ముకు గ్యారెంటీ ఉంటుందన్నారు. ట్రేడర్స్ కు, కోల్డ్ స్టోరేజ్ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దీపావళి అనంతరం మెచ్చుకొనుగొలను మార్కెట్ యార్డు పరిధిలో ప్రారంభించడం జరుగు తుందన్నారుఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కె టింగ్ శాఖ జెడి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మ హమ్మద్ మస్తాన్, ఏడియం మంగమ్మ, డిడి లావణ్య, కంచికచర్ల- నందిగామ -జగ్గయ్యపేట వ్యవసాయ మా ర్కెట్ యార్డ్ ల సెక్రటరీలు, వైస్ చైర్మన్ నల్లమిల్లి ము రళి తదితరులు పాల్గొన్నారు

## ' ఒత్తిడి లేని జీవన్ విధానం 'అంశంపై ఒరెంటేషన్ ప్రోగ్రామ్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : మేరిస్ స్టెల్లా కాలేజ్ లో యూత్ ఎంపవర్మెంట్ సెంటర్ ఆధ్వర్యం లో యువత మానసికం గా దృఢం గా వుండటం ఎలా ,మరియు ఒత్తిడి లేని జీవన్ విధానం కొనసాగించటం ఎలా అనే అంశంపై ఒరెంటేషన్ ప్రోగ్రామ్ ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. రిసోర్స్ పర్సన్ కిం సోమంగ్ సర్టిఫైడ్ మైండ్ అండ్ ఫిజియాలజిస్ట్ కొరియా నుండి విచ్చేశారు. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేడు అధిక ఒత్తిడి కి గురి అవుతున్నారని దానివలన ఉద్వేగాలకు లోనై ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు అని కుటుంబ సభ్యుల మధ్య మంచి సత్సంబంధాలు,అర్థం చేసుకోగలిగే మనస్తత్వం కలిగి వుండాలని సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కలిగి వుంటే ఎటువంటి సమస్య నైన ఏదుర్కోవచ్చునని, టుగెదర్,కేరింగ్ షేరింగ్ వంటి విధానాలతో ఒత్తిడి కి గురైన వారిని సమస్య నుండి బయటకు తీసుకు రావచ్చునని ప్రతి మనిషి జీవితం లోను ఒత్తిడిని జయించేందకు ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగటం పరిష్కారం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డా రామ కృష్ణ .డి, ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్,మరియు కో ఆర్డినేటర్లు ఉన్నం స్వప్న, పద్మావతి మరియు వై ఇ సి సభ్యులు సౌమ్య జోసెఫ్ మరియు ఆశ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు..

## 15 వేలు ఆర్థిక సాయం చేసిన వెంపాడ వెల్ఫేర్ సొసైటీ శ్రీనివాస్ రెడ్డి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 9: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తగరపువలస లో ఈ రోజు అనగా గురువారం తేది 9/11/2023 రాజవీధి వాస్తవ్యులు తాళాబత్తుల సూరిబాబు తగరపువలస ఏరియాలో ఏ వివాహామైన శతమానాలు అందించేవారు ఇయానకు కడుపులో కణితి రూపంలో కాయవలే ఓ గడ్డ ఏర్పడంతో ఆపరేషన్ చేసి తియ్యగా ఇద్దరు అమ్మాయిల్ని పెంచి పోషించే ఇయన మంచన పడటంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం వెంపడ వెల్ఫేర్ సొసైటీ గ్రూపు వ్యవస్థాపకులు వెంపాడ శ్రీనివాసరెడ్డికి సంప్రదింగా వెంటనే తమ కుటుంబ గ్రూప్ సభ్యులు అందరికి సమస్య వివరించి సోషల్ మీడియా ద్వారా ప్రతి ఒక్కరి దగ్గర 100/- చొప్పున కలెక్ట్ చేసి 15000 సేకరించి వెంపాడ వెల్ఫేర్ సొసైటి చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది కార్యక్రమంలో గోపి , రమేష్ , రాము , శ్రీను , ఈశు పాల్గోన్నారు సంప్రదించారు.

## ప్రజా రక్షణ భేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 9 : సీపీఎం ఆధ్వర్యాన ఈ నెల 15 వ తేదీన విజయవాడ లో ప్రజా రక్షణ భేరి పేరిట తలపెట్టిన ప్రదర్శన, బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సి ఐ టి యు కార్యాలయం వద్ద గురువారం వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జోన్ అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ,రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బి జె పి ని ,ఆ పార్టీకి కొమ్ము కాసే పార్టీలనుఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు . రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ, ప్రజా వ్యతి రే క విధానాలపై పోరాడాలనిప్రజలకు పిలుపు నిచ్చారుసి పి ఎం ను బలపరచాలనికోరారు. 15 వ తేదీ ఉదయంవిజయవాడ బి ఆర్ టి ఎస్ రోడ్డు నుంచి మహా ప్రదర్శన జరుగుతుందని అన్నారుఎం బి స్టేడియం (అజిత్ సింగ్ నగర్) లో ఉదయం 11 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారుప్రధాన వక్తలు గా పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు పాల్గొంటారని అన్నారు ఈ కార్యక్రమంలో సి పి ఎం, సి ఐ టి యు నాయకులు రవ్వ నరసింగరావు, నీలాతి రాము తది తరులు పాల్గొన్నారు

## వైయస్సార్ బీమాతో కార్యకర్తలకు ధీమా

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 9 (ప్రజా పాలన ప్రతినిధి.): వైయస్సార్ బీమా సభ్యత్వం తీసుకున్న వారికి అందిస్తున్న ప్రమాద బీమా పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తల కుటుంబాలకు ధీమాగా ఉ ంటున్నదని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని 8వ వార్డ్ అనగా వెంగళ రెడ్డి కాలనీ చెందిన పార్టీ కార్యకర్త సయ్యద్ అమీర్ ఇటీవల పిడుగుపాటుకు మరణించడంతో మృతుడి భార్యకు ప్రభుత్వం తరపున వచ్చే ఆర్థిక సాయం నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా 5 లక్షలు రూపాయల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ బీమా చేసిన కార్యకర్త అకాల మరణం చెందితే నామినీకి వైయస్సార్ బీమా ద్వారా రూ. 5 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. ఈ డబ్బులతో కార్యకర్త కుటుంబానికి కొంత వరకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా పార్టీ అధినేత, ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు కార్యకర్తల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, స్థానిక 8వ వార్డ్ ఇంచార్జ్ లు, మహిళ అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లేకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాండి: ఎంపిడివో రమణ




గుడివాడ : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో రమణ అన్నారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పల్లేకుపోదాం కర్యక్రమంపై గ్రామ, మండల స్థాయి అధికారులతో అవగాహన కారాక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ కానీ ప్లాట్లు అమ్మకానికి....!



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 9 :రిజిస్ట్రేషన్ కాకపోయిన కొనుగోలు దారులని నమ్మించి భూములు విదేచిగా అమ్మేస్తాము మాకు మేమే సాటి మాకు లేరు పోటీ కొనుక్కున్న వాళ్లే నష్టపోతారు మాకు ఏంటి అది ఏదైనా సరే అమ్మే సత్తా మాకుంది ఇది ఇప్పుడున్న మార్కెట్ వ్యవస్థవివరాల్లోకెళ్తే మండలంలో ఆనందపురం పంచాయతీ పరిధిలో పంతులు మామిడి తోట కార్నర్ రోడ్డు అనుకొని ఉన్న ఈ స్థలం రిజిస్ట్రేషన్ కాకపోయినా కొత్తగా కొందరు వ్యక్తులు మట్టి పోసి ఫెన్సింగ్ వేసి ముస్తాబుగా తయారు చేశారు అమ్మకానికి రెడీగా ఉందంటూ సమాచారాన్ని అందించారు కానీ కొనుగోలుదారులు కొందరికి అయితే ఈ స్థలం రిజిస్ట్రేషన్ సంగతి అయితే తెలియదు అలాగే ఈ స్థలంలో కొంత భూమి గడ్డ పోరంబోకు డిపట్ట 22%ఝ% లో కొంత భూమి ఉ న్నట్లు స్థానికుల చెబుతూ ఉండడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మాత్రం ఆ లైన్లో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ జరగట్లేదని అందరికీ తెలిసిన విషయమే, కానీ కమర్షియల్ భూమి అని ఎరవేసి కొనుగోలుదారులకు అంటగట్టే విధంగా సదరు భూ యజమానులు ప్రయత్నాలు చేస్తున్నారని ఒక మాట ఇప్పటికైనా భూములు కొనేవారు అన్ని విధాలుగా చూసి ముందుకెళ్లడం మంచిదని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఖో ఖో పోటీలకు కారంపూడి విద్యార్థులు ఎంపిక




కారంపూడి...నవంబర్09...ప్రజాపాలన.... ప్రతినిధి :కారంపూడి పట్టణం లో నీ బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో బాల బాలికల ఖో ఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లు ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా మండలం లోని కారంపూడి బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు అండర్ 14 విభాగం లో రైనపాల్, ,అశ్వనిలు మరియు అండర్ 17 విభాగం లో నాగ వర్ధన్, కామాక్షి, అనూష లు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు. వీరు ఈ నెలలో 14 విభాగం వారు చిత్తూరు జిల్లా బంగారు పల్లిలో జరుగు పోటీల్లో ను 17 విభాగం వారు కాకినాడ లో జరుగు రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడా పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, స్వర్ణ రాజు తెలిపారు. గురువారం పాఠశాల లో విద్యార్థుల కు జరిగిన అభినందన సభ లో ఉపాధ్యాయ నీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులుపాల్గొని అభినందనలు తెలియజేశారు.

## న్యాయ సేవలు ఉచితంగా పొందవచ్చు: జిల్లా కోర్టు జడ్జ్ శ్రీనివాసరావు




నందిగామ నవంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి: జాతీ య న్యాయ సేవలు దినోత్సవం సందర్భంగా పట్ట ణం లో జిల్లా కోర్టు దగ్గర నుంచి గాంధీ సెంటర్ వరకు 16వ అదనపుజిల్లా కోర్ట్ జడ్జ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీని ర్వహించారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ న్యాయ సేవలు అవసరమైన వారు అర్హు లు అయితే ఉచితంగా పొందవచ్చని ఆయన పేర్కొ న్నారుప్రతి ఒక్కరు న్యాయ సేవలు ఉపయోగించు కోవచ్చు అని ఆయన అన్నారుఈ ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ రాజ్యం జూనియర్ సివిల్ జడ్జి లు తి రుమలరావు రియాజ్ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ బండి మల్లికార్జునరావు జిల్లా కోర్టు పిపి రంగా పిపి మట్ట ప్ర సాదు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అజాద్ లాయర్లు పాల్గొ న్నరు

# 1000 మందితో పుష్పరాజ్ ఆటాపాట!



పుష్ప-2 టీమ్ ని సుకుమార్ పరుగులెట్టిస్తున్నారు. ఎక్కడా గ్యాప్ తీసుకోకుండా షూటింగ్ చేస్తున్నారు. దీనిలో భాగంగా టీమ్ అంతా రేయింబవళ్లు పనిచేస్తుంది. సెలవులు కేవలం కొంత మందికే ఇచ్చి మిగతా వారందరినీ యధావిధిగా పనిలో నిమగ్నం చేసినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా సుకుమార్ కూడా విశ్రాంతి తీసుకోవడం లేదు. సెట్ లో ఆయన అవసరం ఉన్నా లేకపోయినా? సుకుమార్ మాత్రం సెట్ చుట్టూ రౌండ్లు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే వరుణ్ తేజ్ పెళ్లి నేపథ్యంలో అల్లు అర్జున్ వారం రోజులు సెలవులు తీసుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ వెంటనే షూట్ లో బిజీ అయ్యాడు.మరి ప్రస్తుతం షూటింగ్ అప్ డేట్ ఏంటి? అంటే రామోజీ ఫిలిం సిటీలో లాంగ్ షెడ్యూల్ వేసినట్లు తెలుస్తోంది. ఏకంగా నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ అక్కడే ఉంటుందని సమాచారం. దీనిలో భాగంగా 1000 మంది డాన్సర్లతో ఓ పాట చిత్రీకరిస్తున్నారుట. ఇందులో బన్నీ సహా కొంత మంది కీలక నటులు కూడా భాగమవుతున్నట్లు సమాచారం. ఈపాటకి గణేష్ ఆచార్య ఆధ్వర్య కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రస్తుతం టీమ్ అంతా ఆ పాట పనుల్లోనే నిమగ్నమైనట్లు తెలుస్తోంది. 1000 మంది డాన్సర్లపై పాట అంటే చిన్న విషయం కాదు. అంతమందిని కోఆర్డినేట్ చేసుకుంటూ పాట చిత్రీకరించడం.. దాన్ని పూర్తిచేయు డం అంటే రోజులు సమయం పడుతుం ది. ఈ పాటకే 15 రోజులు పడుతుందని అంచనా. అయితే ఆ పాటతో సంబంధం లేకుండా బన్నీ లేని సన్నివేశాల్ని సుకుమార్ పూర్తిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక పాట సంగతి చూస్తే! ఇంత మంది తారాగణంతో బన్నీ పనిచేయడం ఇదే తొలిసారి. ఇప్పటివరకూ ఇంత భారీ స్పాన్ ఉన్న ఏ పాట బన్నీ పై చిత్రీకరించ లేదు. ఆ రకంగా బన్నీ సహా సుకు మార్ కెరీర్ లోనే మొట్ట మొదటి పాటగా చెప్పాలి. మరి పాటలో నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన్నా ఉందా? లేదా? అన్నది తెలియాలి.

# "టైగర్ నాగేశ్వరరావు" ఓటిటి రిలీజ్ పై లేటెస్ట్ బజ్.!




మాస్ మహారాజ రవితేజ హీరోగా నుపుర్ సనన్ మరియు గాయత్రీ భరద్వాజ్ లు హీరోయిన్స్ గా దర్శకుడు వంశీ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం "టైగర్ నాగేశ్వరరావు" కోసం తెలిసిందే. మరి రవితేజ కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో తెరకెక్కించిన ఈ చిత్రం దసరా కానుకగా వచ్చి తన కెరీర్ లో మరో మంచి హిట్ గా నిలిచింది. ఇక ఈ చిత్రం ఇపుడు థియేటర్స్ లో ఆల్ మోస్ట్ థియేట్రికల్ రన్ ని కంప్లీట్ చేసుకోగా నెక్స్ట్ ఓటిటి రిలీజ్ పై లేటెస్ట్ బజ్ అయితే తెలుస్తుంది. దీని ప్రకారం ఈ సినిమా నవంబర్ 24 న స్ట్రీమింగ్ కి రానున్నట్టుగా తెలుస్తుంది. మరి ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. మరి ఈ చిత్రానికి జివి ప్రకాష్ సంగీతం అందించగా అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ వారు నిర్మాణం వహించారు.

# యూఎస్ లో "యానిమల్" హంగామా షురూ.!




ప్రస్తుతం బాలీవుడ్ సినిమా మోస్ట్ అవైటెడ్ గా ఎదురు చూస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో సూపర్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా టాలీవుడ్ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ సందీప్ రెడ్డి వంగ తెరకెక్కించిన చిత్రం "యానిమల్" కూడా ఒకటి. మరి సాలిడ్ హైప్ ఉన్న ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా భాషల్లో గ్రాండ్ రిలీజ్ కి తీసుకొస్తుండగా యూఎస్ లో కూడా ఈ సినిమా భారీ నెంబర్ ఆఫ్ లొకేషన్స్ లో రిలీజ్ కాబోతుంది. ఇక ఈ అన్ని లొకేషన్స్ లో కూడా ఇప్పుడు డిస్ట్రిబ్యూటర్స్ అయితే రిలీజ్ హంగామాని స్టార్ట్ చేసేసారు. ఆల్ మోస్ట్ అన్ని చోట్లా కూడా యానిమల్ ప్రమోషన్స్ ని చేస్తున్నట్టుగా డిస్ట్రిబ్యూషన్ సంస్థ నిర్వాణ సినిమాస్ వారు తెలిపారు. ఇక బాలీవుడ్ హిస్టరీ లోనే ఏ సినిమాకి చేయని గ్రాండ్ రిలీజ్ అయితే యానిమల్ కి నార్త్ అమెరికాలో దక్కింది. మరి ఈ చిత్రం అంచనాలు అందుకుంటుందో లేదో తెలియాలి అంటే ఈ డిసెంబర్ 1 వరకు ఆగాల్సిందే.

# "పొలిమేర 2" వరల్డ్ వైడ్ లేటెస్ట్ వసూళ్లు.!




టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సత్యం రాజేష్ హీరోగా టాలెంటెడ్ నటి కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన ఇంట్రస్టింగ్ బ్లాక్ మ్యాజిక్ థ్రిల్లర్ చిత్రం "పొలిమేర 2". మరి ఈ చిత్రానికి మొదటి భాగం "మా ఊరి పొలిమేర" ఓటిటి లో వచ్చి పెద్ద హిట్ కాగా దీనికి ఉన్న క్రేజ్ తో అయితే మేకర్స్ రెండో భాగాన్ని థియేటర్స్ లో రిలీజ్ కి తీసుకొచ్చారు.మరి ఈ చిత్రం అయితే థియేటర్స్ లో భారీ హిట్ కాగా అంచనాలు మించి మేకర్స్ కి మరియు డిస్ట్రిబ్యూటర్స్ కి మంచి లాభాలు తెచ్చి పెట్టింది. ఇక ఇప్పటికీ స్టడీ వసూళ్లు అందుకుంటున్న ఈ చిత్రం మొదటి వారం రోజుల రన్ ని అయితే కంప్లీట్ చేసుకునే దిశగా వెళుంది. మరి ఈ 6 రోజుల్లో ఈ చిత్రం 14.7 కోట్ల గ్రాస్ ని అందుకొని అదరగొట్టినట్టుగా మేకర్స్ చెప్తున్నారు. ఇక ఈ వారంలో కూడా నోటెడ్ తెలుగు రిలీజ్ లు లేవు కాబట్టి ఈ వీకెండ్ లో మళ్ళీ ఈ చిత్రానికి మంచి వసూళ్లు దక్కే ఛాన్స్ ఉందని చెప్పాలి. మరి ఈ వీకెండ్ లో సినిమా ఎలా పెర్ఫామ్ చేస్తుందో చూడాలి.

# శుభ్‌మాన్ గిల్ ప్రేమలో సారా.. ఇదేనా ప్రూఫ్?





దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ .. టీమిండియా ఓపెనింగ్ బ్యాట్స్ మన్ శుభ్ మాన్ గిల్ తో ప్రేమలో ఉందంటూ చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. శుభ్‌మాన్ ఆటతీరును అమితంగా ఇష్టపడే సారా అతడితో నిండా మునిగిపోయిందంటూ అభిమానులు సోషల్ మీడియాల్లో జోరుగా వ్యాఖ్యానిస్తున్నారు. శుభ్ మాన్ తో సారా టెండూల్కర్ కలిసి ఉన్న ఫోటోలు ఇటీవల నెటిజనుల్లో వైరల్ అవుతుండడం ఆశ్చర్యపరుస్తోంది. ప్రస్తుతం శుభ్ మాన్ గిల్ వరల్డ్ కప్ 2023లో తనదైన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. అతడు మైదానంలో బౌండరీలు తరలిస్తుంటే ఆడిటోరియం నుంచి సారా టెండూల్కర్ ఎగ్జయిట్ అవుతున్న వీడియోల్ని అభిమానులు సోషల్ మీడియాల్లో షేర్ చేస్తున్నారు. అంతేకాదు.. ఇప్పుడు సోషల్ మీడియా ఖాతాలో శుభ్ మాన్ ఫోజ్ ఒకటి షేర్ చేసిన సారా టెండూల్కర్ ఆ ఫోటోకి లవ్, కిస్ ఈమోజీలను జోడించడంతో అది సెన్సేషన్ గా మారింది. ఇదిగో సారా టెండూల్కర్ లవ్ కి ప్రూఫ్.. గిల్ ని ప్రేమిస్తోంది! అంటూ ప్రచారం హోరెత్తించేస్తున్నారు. అగ్నికి ఆజ్యం అన్న తీరుగా..సైఫ్ అలీ ఖాన్ కుమార్తె, ప్రముఖ కథానాయిక సారా అలీ ఖాన్ ఇటీవల అనన్య పాండేతో కలిసి కాఫీ విత్ కరణ్ 8 సోఫాలో కనిపించనుంది. హోస్ట్ కరణ్ జోహార్ ఇటీవలి ఎపిసోడ్‌లో సారా డేటింగ్ గురించి ప్రస్తావిస్తూ.. క్రికెటర్ శుభ్‌మాన్ గిల్ తో లింకప్ వార్తలపై ప్రశ్నించాడు. అయితే ఆ సారా వేరు. అతడు వేరే సారా వెంట పడుతున్నాడు! అంటూ సారా టెండూల్కర్ పేరును పరోక్షంగా సారా అలీఖాన్ ప్రస్థావించడంతో అది కాస్తా సంచలనంగా మారింది. దీంతో ఇప్పుడు సారా టెండూల్కర్ ఎక్స్ లో షేర్ చేసిన ఫోటో నిజమైనదేనని, లవ్, కిస్ ఈమోజీలను సారా షేర్ చేసిందని అభిమానులు నమ్ముతున్నారు. అయితే ఇది సారా టెండూల్కర్ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా నుంచి షేర్ అయినదేనా? అన్నది ఆరా తీస్తే అసలు గుట్టు బయటపడింది. నిజానికి సారా టెండూల్కర్ ఇటీవల సోషల్ మీడియాలకు దూరంగా ఉంటున్నారు. తన పేరిట ఎలాంటి అధికారిక ఖాతాలు తెరవలేదు. కానీ ఫేక్ ఐడీలు ఇప్పటికే బోలెడంత హంగామా సృష్టిస్తున్నాయి. వీటిలో సారా – గిల్ జంటగా ఉన్న ఫోటోలు కూడా వైరల్ అయిపోతుండడంతో అది ఆందోళనను కలిగిస్తోంది. ఇవన్నీ ఫేక్ అని కూడా తెలుస్తోంది. ఇటీవల నేషనల్ క్రష్ రష్మిక మందన్న డీప్ ఫేక్ ఫోటో అంతర్జాలంలో పెను సంచలనంగా మారిన నేపథ్యంలో ఇప్పుడు సారా టెండూల్కర్ డీప్ ఫేక్ ఫోటోలు వైరల్ అవ్వడం హాట్ టాపిక్ గా మారింది. సారా టెండూల్కర్ తో పాటు పలువురు బాలీవుడ్ కథానాయికల డీప్ ఫేక్ ఫోటోలపైనా చర్చ సాగుతోంది. ఇవన్నీ మార్ఫింగ్ ఫోటోల మాయాజాలం అంటూ నిజనిర్ధారణ జరిగింది. సారా టెండూల్కర్‌పైనే ఫోకస్: ఇటీవల సోషల్ మీడియాల్లో సారా టెండూల్కర్ పెద్ద ఎత్తున టార్గెట్ గా మారుతోంది. స్వతహాగా అందగత్తె అయిన సారా ఇప్పుడు డీప్‌ఫేక్ బాధితురాలు. ఈ బ్యూటీ శుభ్‌మాన్ గిల్‌ను కౌగిలించుకున్న ఫోటో ఒకటి లేటెస్టుగా సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. ఈ ఫోటో సోషల్ మీడియాలో ఉత్సాహంగా ఉండేవారిని విపరీతంగా ఆకర్షించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లలో వైరల్‌గా మారింది. అసలు ఫోటో విషయానికి వస్తే, సారా గత నెలలో తన సోదరుడు అర్జున్ టెండూల్కర్‌కు ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్ చేసిన ఫోటోల నుంచి ఎంపిక చేసుకున్న ఒక ఫోటోని మార్ఫ్ చేసి ఆ ప్లేస్ లో శుభ్ మాన్ ఫోటోని ఉంచారు. ప్రేమాయణం నిజమేనంటూ డీప్‌ఫేక్ సృష్టించి ప్రచారం చేసారు. ఆన్‌లైన్‌లో రష్మిక మందన్న ముఖాన్ని మార్ఫ్ చేసిన వీడియో బయటపడిన తర్వాత డీప్‌ఫేక్‌ల సమస్య మరింత పెరిగిందే కానీ తగ్గలేదు. రష్మిక ఇలాంటి దుశ్చర్యకు వ్యతిరేకంగా తన స్టాండ్‌ను స్పష్టంగా నొక్కిచెప్పింది. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం గురించి ప్రస్తావించింది. అమితాబ్ బచ్చన్, నాగ చైతన్య, విజయ్ దేవరకొండ వంటి ఇతర ప్రముఖుల నుండి కూడా రష్మికకు గొప్ప మద్దతు లభించింది. వారంతా ఇలాంటి దుశ్చర్యలను ఖండించారు. చట్టపరమైన చర్య తీసుకోవాలనే రష్మిక నిర్ణయానికి మద్దతు ఇచ్చారు. సారా టెండూల్కర్ గురించి చెప్పాలంటే.. సారా ప్రస్తుతం ప్రయాణాలపై తన ప్రేమను కొనసాగిస్తోంది. ఐదు మిలియన్లకు పైగా అనుచరులతో సోషల్ మీడియాల్లో అత్యంత ప్రభావశీలిగా గుర్తింపు తెచ్చుకుంది. సారా ఇటీవల మోడలింగ్ లో రాణిస్తోంది. త్వరలోనే వెండితెరకు పరిచయమయ్యేందుకు అవకాశం ఉందని ఊహాగానాలు సాగుతున్నాయి. కానీ దీనిని సారా టెండూల్కర్ అధికారికంగా ధృవీకరించలేదు.

# సలార్ డీల్స్ గొడవ.. నిజమా అబద్ధామా?



ప్రభాస్ బిగ్గెస్ట్ ఫ్యాన్ ఇండియా మూవీ సలార్ విడుదలకు ఇంకా కొన్ని వారాల సమయం మాత్రమే ఉంది. తప్పకుండా ఈ సినిమాతో ప్రభాస్ సక్సెస్ అందుకొని ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇస్తాడు అని అందరూ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మొదట ఈ సినిమాను సెప్టెంబర్ చివరిలో విడుదల చేయాలని అనుకున్నారు. కానీ కొన్ని పోస్ట్ ప్రొడక్షన్ పనుల వలన సినిమాను డిసెంబర్ 22 కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఇక మొత్తానికి సినిమా అవుట్ ఫుట్ పర్ఫెక్ట్ గా వచ్చే విధంగా దర్శకుడు సలార్ ను సిద్ధం చేస్తున్నాడు. విడుదల డేట్ విషయంలో అయితే ఏ మాత్రం మార్పు ఉండదు అనే విధంగా నిర్మాతల నుంచి ఒకటి క్లారిటీ అయితే వస్తుంది. ఇక ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తే ఆ విషయంలో మరింత క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంటుంది. ప్రభాస్ రీసెంట్గా విదేశాల గురించి హైదరాబాద్కు తిరిగి వచ్చేసాడు. ఇక అతను ప్రమోషన్స్ ఎప్పుడు ఎలా స్టార్ట్ చేస్తాడు అనేది తెలియాల్సి ఉంది. అయితే విడుదలకు అప్డేట్స్ తో హడావిడి మొదలు పెట్టాల్సిన సమయంలో ఇప్పుడు సినిమాపై ఉహించని గాసిప్స్ కొన్ని వైరల్ అవుతున్నాయి. సినిమా రెండు తెలుగు రాష్ట్రాల బిజినెస్ డీల్స్ అయితే క్లోజ్ అయిపోయాయి. అలాగే కన్నడ డీల్ కూడా క్లోజ్ అయినట్టుగా తెలుస్తుంది. ఇక ఓటీటీ శాటిలైట్ హక్కులను కూడా మంచిదరకు అమ్ముడుపోయాయని టాక్. అయితే హిందీలో ఒక బడా నిర్మాణ సంస్థ ఈ సినిమా హక్కులను కొనుగోలు చేసింది. కానీ ఇప్పుడు మళ్లీ ఎందుకో ఆ సంస్థ వెనుకడుగు వేసిందని డీల్ క్యాన్సిల్ అయినట్లు చాలా రకాలుగా గాసిప్స్ అయితే వైరల్ అవుతున్నాయి ఇక ఈ విషయం కొందరు నిజమని అనుకుంటుంటే మరికొందరు సలార్ విషయంలో కాదు మరొక పెద్ద సినిమాకు ఇలాంటి ఇబ్బంది వచ్చిందని క్లారిటీ ఇస్తున్నారు. ఒకవేళ బిజినెస్ డీల్ క్యాన్సిల్ అయిన కూడా సలార్ కు పెద్దగా నష్టం వచ్చేది ఏమీ లేదు. మంచి డిమాండ్ ఉంది కాబట్టి మరొకరికి మంచి రేటుకి అమ్ముకునే ఛాన్స్ కూడా ఉంటుంది. కాబట్టి నిర్మాతలకు ఆ విషయంలో మాత్రం పెద్దగా టెన్షన్ ఉండకపోవచ్చు. కానీ రిలీజ్ టైం లో ఈ తరహా ఈ గందరగోళం రాకుండా చూసుకుంటే బెటర్.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.